సాక్షి 24|7
చిత్తూరు
సోమవారం 28-8-2017



వైఎస్సార్ సీపీ బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణస్వామి, చిత్రంలో జిల్లా స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు విజయానందరెడ్డి, వేల్కూరు బాబురెడ్డి తదితరులు

'నవరత్నాల'తో రాష్ట్రానికి మహర్దశ

- పథకాలు ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా ప్రచారం చేయండి
- ప్రభుత్వ వైఫల్యాలను కూడా ఎండగట్టాలి
- బూత్ కమిటీల అవగాహన సదస్సులో ఎమ్మెల్యే నారాయణస్వామి

2 లో

వినాయకా..వీడ్కోలు




జిల్లావ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు పూజలు అందుకున్న వినాయకునికి ఆదివారం వీడ్కోలు పలికారు. మేళతాళాల నడుమ, బాణసంచా పేల్చుతూ యువకులు ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువుల్లో నిమజ్జనం చేశారు.



కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో రెండోరోజైన ఆదివారం రాత్రి స్వామివారు మయూర వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.

16 లో



- కేంద్ర ఇంటి పథకంలో టీడీపీ నేతల దందా
- కౌన్సిలర్లు, కార్పొరేటర్ల చిలక్కొట్టుడు
- కాసులు కురిపిస్తున్న పేదల బలహీనత
- పలుచోట్ల అనర్హులకు జాబితాలో చోటు

జిల్లాలో మంజూరైన ఇళ్ల వివరాలు..

మున్సిపాలిటీ	బీఎల్‌సీ	అపార్టుమెంటు
చిత్తూరు	1,097	3,500
తిరుపతి	1,039	15,000
మదనపల్లె	516	3,775
శ్రీకాళహస్తి	154	3,099
పలమనేరు	884	674
పుంగనూరు	1,246	2,273
నగరి	1,522	826
పుత్తూరు	1,923	1,060

చిలక్కొట్టుడు

చిత్తూరులోని వరిగపల్లెలో రెండంతస్తుల భవనం. తెలుపు రేషన్ కార్డు ఉన్న వ్యక్తికి భాగస్వామ్య నిర్మాణం (బీఎల్‌సీ) పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇల్లు మంజూరయ్యింది. అయితే ఇదే కాలనీలో ఖాళీ స్థలం ఉండి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న ఒక వ్యక్తికి ఇల్లు మంజూరు కాలేదు.

మదనపల్లె సుభాష్‌చంద్రబోస్ కాలనీలో దారిద్ర్యరేఖకు దిగువగా ఉన్న సుబ్రమణ్యానికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అపార్టుమెంటులో ఓ భాగం ఇప్పిస్తానని అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ రూ.20వేలు దండుకున్నారు. సుబ్రమణ్యం పలుమార్లు కౌన్సిలర్‌ను అడుగుతున్నా అదిగో ఇదిగో అంటూ తిప్పుతున్నాడు.

చిత్తూరు అర్బన్:

పట్టణాలు, నగరాల్లోని పేద, మధ్య తరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన 'అందరికీ ఇల్లు' పథకంలో అధికార పార్టీ చేతివాటం మొదలైంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో ఇళ్లు అందకనే వీరి జోక్యం పెరిగిపోయింది. ఒక్కోచోట ఒక్కో విధంగా వసూలు చేస్తున్నారు. ఈ పథకంలో స్థలం ఉన్నా నిర్మించుకోలేని బీఎల్‌సీ, స్థలం లేని వారికి అపార్టుమెంటును ప్రభుత్వమే నిర్మించడానికి

- మిగతా 2లో

చెలరేగిన చిత్తూరు

- అంతర్‌జిల్లాల అండర్‌–16 క్రికెట్ పోటీలు ప్రారంభం
- భారీ స్కోరు దిశగా చిత్తూరు



బ్యాటింగ్ చేస్తున్న చిత్తూరు బ్యాట్స్‌మన్

కడప స్పోర్ట్స్ : అంతర్ జిల్లాల అండర్–16 క్రికెట్ పోటీల్లో భాగంగా కడప నగరంలోని వైఎస్ రాజారెడ్డి–ఏసీఏ క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న మ్యాచ్‌లో చిత్తూరు జట్టు చెలరేగింది. ఆదివారం ప్రారంభమైన మ్యాచ్‌లో చిత్తూరు, పశ్చిమగోదావరి జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన చిత్తూరు జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. బరిలోకి దిగిన చిత్తూరు జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 82 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది. జట్టులోని సాత్విక్ 76 పరుగులు, అచ్యుతానంద 66, గౌతమ్ 43 పరుగులు, కరణ్‌కన్నన్ 33 పరుగులు చేశారు. సాత్విక్, అచ్యుతానంద్‌లు 139 పరుగుల భాగస్వామ్యంతో చిత్తూరు భారీ స్కోరు దిశగా సాగుతోంది. పశ్చిమ గోదావరి బౌలర్లు లిఖిత్‌సాయిరాజ్ 3, రూపేష్ 3, వినోద్‌వర్మ 2 వికెట్లు తీశారు. దీంతో తొలిరోజు మ్యాచ్ ముగిసింది.

రేపు కలెక్టరేట్ వద్ద ధర్నా

చిత్తూరు కార్పొరేషన్: సీపీఎస్ రద్దు కోరుతూ మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సహదేవనాయుడు, కార్యదర్శి రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల జీవనభద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తున్న నూతన పెన్షన్ విధానం రద్దు కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ విధానం వల్ల ఉద్యోగులకే గాక ప్రభుత్వానికీ నష్టమేనన్నారు. ధర్నాకు ఉద్యోగులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

‘నవరత్నాల’తో రాష్ట్రానికి మహర్దశ

శ్రీరంగరాజపురం:

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాలతో రాష్ట్రానికి మహర్దశ రానుందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే కె.నారాయణస్వామి అన్నారు. ఆదివారం జీడీ నెల్లూరు నియోజకవర్గం ఆరు మండలాల బూత్ కమిటీ సభ్యుల కమిటీ సమావేశం శ్రీరంగరాజపురం మండలం కొత్తపల్లిమిట్ట దీపిక కల్యాణ మండపంలో వైఎస్సార్‌సీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు ఎంసీ విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడానికి ఈ తొమ్మిది పథకాలు బాట వేస్తాయని ఎమ్మెల్యే నారాయణస్వామి అన్నారు. ప్రస్తుతం చంద్రబాబు పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. ఎన్నికలప్పుడు అనేక హామీలను గుప్పించి ప్రజలకు ద్రోహం చేసి చంద్రబాబు గద్దెనెక్కారన్నారు. పని చేయకుండానే బిల్లులు, జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికే సంక్షేమ పథకాలు అందుతున్నాయని విమర్శించారు.



సమావేశానికి హాజరైన పార్టీ ప్రతినిధులు

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే అందరికీ సాయం..

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే రైతు భరోసా కింద ప్రతి రైతుకు రూ.50 వేలు, డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.15 వేల కోట్లతో ఆసరాగా నిలుస్తామన్నారు. రూ.2 వేలు పెన్షన్, అమ్మఒడి, పిల్లల చదువులకు రూ.10 వేలు, ప్రతి పేదవాడికి ఇల్లు, ఆరోగ్యశ్రీ, పూర్తిస్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్, ప్రతి విద్యార్థికి ఉన్నత చదువుల కోసం ఏటా రూ.20 వేల సాయం, ప్రాజెక్టుల పూర్తి, మూడుదశల్లో మద్య నిషేధం వంటి పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

ఇప్పటికీ వైఎస్సార్‌ని తలుచుకుంటున్నారు..

ఇప్పటికీ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలతో ఏదో రూపంలో లబ్ధి పొందామని ప్రజలు చెబుతున్నారని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ నిరంతరం పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరో ఏడాదిన్నరలో సాధారణ ఎన్నికలు వస్తాయన్నారు. ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని, ప్రతి జిల్లాకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చి బూత్ కమిటీ సభ్యులతో సమావేశం అవుతారని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను బూత్ కమిటీ సభ్యులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అధికారంలోకి రాగానే కమిటీ సభ్యులే కీలకంగా ఉంటారన్నారు. ఈ సమావేశంలో మాజీ డీసీసీ ప్రతినిధి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు వేల్కూరు బాబురెడ్డి, రైతు నాయకుడు చిన్నమరెడ్డి, మాజీ ఎంపీపీ సుగుణారవివర్మ, మాజీ వైస్ ఎంపీపీ దేవరాజులరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి, సురేంద్రరెడ్డి, ధనంజయరెడ్డి, సురేష్‌రెడ్డి, శ్రీరాముల నాయుడు, సుబ్రమణ్యంరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బాల సుబ్రమణ్యంరెడ్డి, లోకనాథ రెడ్డి, ఎంపీపీలు ప్రగతి కరుణాకరన్, మోహన్‌కుమార్, పురుషోత్తం, జెడ్పీటీసీ సభ్యులు శేఖర్ మొదిలియార్, మాధవరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు రమణ ప్రసాద్‌రెడ్డి, శిరీష, వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కాళప్ప, జిల్లా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి కుప్పయ్య, రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శి రామచంద్రరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, మునిరత్నంరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి

- వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడమే లక్ష్యం
- 30 ఏళ్లుగా బొజ్జల కుటుంబం కోట్లు కొల్లగొట్టింది
- కార్యకర్తలు, అభిమానులే నా ఆస్తి..
- శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త బియ్యపు మధు



సమావేశంలో మాట్లాడుతున్న బియ్యపు మధుసూదన్‌రెడ్డి



హాజరైన పార్టీ నేతలు, కార్యకర్తలు

శ్రీకాళహస్తి: వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాలు నవ్యాంధ్రప్రదేశ్‌కు వరమని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మహేష్ కల్యాణ మండపంలో ఆదివారం నవరత్నాల సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి బూత్ లెవల్ కమిటీ సభ్యులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ 60 రోజుల్లో మూడు దశలుగా పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు నవరత్నాలతో ప్రతి కుటుంబానికి కలిగే ప్రయోజనాలను వివరించాలని కోరారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ త్వరలో ప్రతి నియోజకవర్గానికి వచ్చి ప్రజల కష్టాలను తెలుసుకుంటారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అందరికీ లబ్ధి చేకూర్చుతారని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన 44 వేల ఎకరాల డీకేటీ భూములను ప్రభుత్వం లాక్కోవాలని ప్రయత్నం చేసిందని తెలిపారు. దీనిపై వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారి భూములు వారికి తిరిగి ఇప్పిస్తామని ఏడాది క్రితం పట్టణంలోని ఏపీసీడ్స్ సర్కిల్ వద్ద వైఎస్ జగన్ ఇచ్చిన హామీని ఆయన గుర్తు చేశారు.

30ఏళ్లుగా బొజ్జల కుటుంబం దోపిడీ..

శ్రీకాళహస్తిని బొజ్జల కుటుంబం భూముల నుంచి ఇసుక, ఎర్రచందనం, మద్యం, కాంట్రాక్ట్ పనులు, నీరు–చెట్టు, నీరు–ప్రగతి ద్వారా కోట్ల రూపాయలు పేదల సొత్తు దోచుకుంటోందని బియ్యపు మధు ఆరోపించారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఎర్రచందనం, ఇసుక మాఫియా చేయడంలో ఘనుడిగా పేరొందిన తన తనయుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిని రంగంలోకి దింపారని ఎద్దేవా చేశారు. 30 ఏళ్లుగా బొజ్జల కుటుంబ పాలనతో నియోజకవర్గ ప్రజలు విసిగిపోయారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వారికి ప్రజలు తమ ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు. తమకు పట్టణంలో కనీసం ఇంటిస్థలం కూడా లేదని, తమ ఆస్తి కేవలం పార్టీ కార్యకర్తలు, అభిమానులేనన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు అంజూరు శ్రీనివాసులు, మిద్దెల హరి, గుమ్మడి బాలకృష్ణయ్య, ఈరిబోయిన లోకేష్‌యాదవ్, కొట్టెడి మధుశేఖర్, ఉన్నం వాసు నాయుడు, బర్రి హేమభూషణ్‌రెడ్డి, కోటేశ్వర రావు, హరిప్రసాద్‌రెడ్డి, వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్‌రెడ్డి, తిరుమలరెడ్డి, జగన్నాథం నాయుడు, నరసింహులు నాయుడు, వయ్యాల కృష్ణారెడ్డి, ఎస్.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సిరాజ్‌బాషా, గోరా, జయశ్యామ్‌రాయల్, భక్తవత్సలనాయుడు, మునిరాయయ్యాయాదవ్, మునిరత్నం, పురుషోత్తం గౌడ్, నాగరాజమ్మ, సాగీర్‌బీ, వసంతమ్మ, సుజాత, రాజమ్మ, గీత తదితరులు పాల్గొన్నారు.

చిలక్కొట్టుడు



మదనపల్లె: అర్హులకు ఇళ్లు మంజూరు చేయలేదని అన్న వైఎస్సార్‌సీపీ సర్పంచ్‌తో వాదనకు దిగిన టీడీపీ నాయకులు(ఫైల్)

▶ మొదటిపేజీ తరువాయి

జీప్లస్ 2,3 భవన సముదాయాల్ని నిర్మించనుంది. 300 చదరపు అడుగుల్లో నిర్మించే ఇంటికి రూ.6.61 లక్షలు, 365 చదరపు అడుగులకు రూ.7.42లక్షలు, 430 చదరపు అడుగులకు రూ.8 లక్షల నగదు వెచ్చిస్తారు. ప్రతి విభాగంలోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాయితీ రూ.3 లక్షలు, మిగిలిన మొత్తం రుణంగా ఇప్పించడంతో పాటు కొంత లబ్ధిదారుడి వాటాగా ఉంటుంది.

ఎవరిష్టం వారిది...

జిల్లాలో ఒకటి రెండుచోట్ల మినహా అన్ని చోట్లా అర్హుల ఎంపికలో అధికారపార్టీ ముద్ర కనిపిస్తోంది. జాబితాలో పేరుండాలంటే ముడుపులు సమర్పించుకోవాల్సిందే. కొందరు కౌన్సెలర్లు, వారి కుటుంబసభ్యులు, ద్వితీయ శ్రేణి నాయకులు వసూళ్లు చేపడుతున్నారు. ఒకటి, రెండు చోట్ల ఏకంగా పురపాలక ముఖ్య ప్రజాప్రతినిధులే వసూళ్లకు దిగారు. మధ్యవర్తులు ఇందులో కొంత తమ జేబుల్లోకి వేసుకుంటున్నారు. ఒక్కొక్క ఇంటికి రూ.10 వేల నుంచి రూ.80 వేల వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తొలుత ఈ పథకం పర్యవేక్షణ బాధ్యతలను గృహనిర్మాణ శాఖకు, ఆ తరువాత పురపాలక శాఖకు మార్చారు. ఈ రెండింటి తరువాత పథకం పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఏపీ టౌన్‌షిప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(టిడ్కో)ను ఏర్పాటు చేశారు. లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను మున్సిపల్ కమిషనర్లకు అప్పగించినా వారు నామమాత్రులయ్యారు. మంజూరైన గృహాల ఆధారంగా అధికా ర పార్టీ నాయకులు అక్కడి వార్డు కౌన్సెలర్లు, కార్పొరేటర్లకు వాటాలు పంచారు. డబ్బులిచ్చిన వారు ఒక వైపు, తమ అనుయాయులు మరోవైపు.. ఈ రెండింటితోనే జాబితాలు సిద్ధమయ్యాయి. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వారి అర్హత ఆధారంగా ఎంపికలు జరగలేదని తెలుస్తోంది. టీడీపీ నాయకులు సూచించిన పేర్లతో సిద్ధమైన జాబితాలే ప్రభుత్వ ఆమోదానికి వెళ్లాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

మార్పు మంచికి.. క్షేమం ఇంటికి..!

- మళ్లీ మళ్లీ అవే తప్పులు
- ట్రాఫిక్ ఉల్లంఘనతో ప్రమాదాలు



తిరుపతి క్రైం : అవి చిన్నచిన్న ఉల్లంఘనలే.. వాటితో ఒకేసారి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కొత్త సెల్లు భద్రంగా ఉండాలని రూ.500 పెట్టిదానికి సేఫ్టీగార్డు కొంటున్నారు. ప్రాణాలు నిలబెట్టే హెల్మెట్ కొనడానికి వెనుకాడుతున్నారు. సీటు బెల్టు పెట్టుకోలేదని పోలీసులు కారును ఆపితే డబ్బుల కోసం వేధింపులని ఈసడించుకుంటున్నారు. అదే కారు ప్రమాదం జరిగి ప్రాణాలు పోతే అయ్యో పెట్టుకుంటే ప్రాణాలు నిలిచేదని లబోదిబోమంటున్నారు.

నిబంధనలు విధించింది వాహనదారు క్షేమంగా ఇళ్లు చేరుకోవడానికేనని.. ట్రాఫిక్ నియమాలపై చైతన్యం పెంచుకుని సాధారణంగా ఆలోచిస్తే అవి అన్నీ మన మంచికేనని అర్థమవుతుంది. వాటిని తు.చ తప్పకుండా పాటిస్తే ఇంటికి చేరుకోవచ్చని తెలుస్తుంది.

తెలిసినా మళ్లీ మళీ అదే తప్పు

డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపకూడదని, ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడూ హెల్మెట్ ధరించాలని, వన్‌వేలో ప్రయాణించకూడదని, నో పార్కింగ్ వద్ద వాహనాలు ఉంచకూడదని తెలిసినా అమలుకు నోచుకోవడం లేదు. మళ్లీ మళ్లీ అదే తప్పు చేస్తూ పోలీసులకు చిక్కుతూ జరిమానాలు చెల్లించుకుంటున్నారు.పోలీసులు నమోదు చేసే కేసుల్లో నో పార్కింగ్ కూడా అధికంగానే కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే రహదారుల్లో పార్కింగ్ స్థలం కేటాయించాలి. ప్రధాన రహదారుల్లో మార్కింగ్ గీసి ఆ మేరకు వాహనాలు నిలిపేందుకు వెసులుబాటు కల్పించాలి.

త్రిపుల్ రైడింగ్..

కళాశాల విద్యార్థులు ఎక్కువగా త్రిపుల్ రైడింగ్‌లో వెలుతుంటారు. దీనిపై తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఇలా పట్టుబడిన వారికి భారీ జరిమానా విధించి తల్లిదండ్రుల పర్యవేక్షణలో కౌన్సెలింగ్ నిర్వహించాల్సి ఉంది. ప్రధాన రహదారుల్లో నిఘా పెట్టి నిబంధనలు ఉల్లంఘించే వారిని అదుపులోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలి.

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా..

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే వేల సంఖ్యలో ప్రయాణం చేస్తున్నారు. దొరికినప్పుడు ఒక్కొక్కరికి రూ.200 నుంచి రూ.1000 జరిమానా విధిస్తున్నారు. ముఖ్యంగా అవగాహన లేకపోవడం ప్రధాన సమస్య. డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే ఉత్పన్నమయ్యే ఇబ్బందుల గురించి తెలియకపోవడంతో చాలా మంది అలానే రోడ్లపై తిరుగుతున్నారు. మరో వైపు ఎల్‌ఎల్‌ఆర్ పరీక్ష కంప్యూటర్‌పై రాయాలనడంతో అమ్మో అని భయపడుతున్నారు. ఫలితంగా డ్రైవింగ్ లైసెన్స్ లేనివారి సంఖ్య పెరిగిపోతోంది. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ లైసెన్స్ తీసుకునేలా ప్రత్యేకమైన మేళాలు నిర్వహించాలి.

హెల్మెట్ ధరించకపోవడం

నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నా ఎంతో మంది హెల్మెట్ లేకుండా ప్రాణాలు కోల్పోతున్నా ప్రజల్లో మార్పు రావడం లేదు. పోలీసులు కఠినంగా వ్యవహరించకపోవడం, తలపై అదనపు బరువు, జుట్టు రాలిపోవడం అనే అపోహ పెరిగిపోతోంది. దీంతో హెల్మెట్ వాడకుండా వదిలేస్తున్నారు. హెల్మెట్ ధరించడం తప్పనిసరని స్పష్టంగా చెప్పాలి.

సీటు బెల్ట్ ధరించకుంటే...

సీటు బెల్టు ధరించకుంటే ప్రాణాలకే ప్రమాదం. అయినా నిర్లక్ష్యం వీడడం లేదు. కారు ప్రమాదానికి గురైతే ముందుకుపడి చనిపోయే వారే ఎక్కువ. సీటు బెల్టు ధరించడం ద్వారా కొంత మేర ప్రమాదాన్ని తగ్గించవచ్చు. కారు డ్రైవర్ ముందు సీటులోని వారు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలి. దీనిని తప్పనిసరిగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సెల్‌ఫోన్ డ్రైవింగ్ వద్దు

పని తొందరలో వాహనం ఆపి మాట్లాడేంత తీరిక కూడా ఉండడం లేదు. సెల్‌ఫోన్‌ను చెవిలో పెట్టుకుని వాహనం నడుపుతూ మాట్లాడేస్తున్నారు. ప్రమాదాలకు కారణమవుతున్నారు. వందేళ్ల జీవితాన్ని బుగ్గిపాలు చేసుకుంటూ నిండు కుటుంబాన్ని వీధుల్లోకి నెడుతున్నారు. ఇలా సెల్‌ఫోన్‌తో మాట్లాడుతూ కనిపిస్తే భారీ జరిమానా విధించాలి. వాహనం సీజ్ చేసి కౌన్సెలింగ్ నిర్వహించాలి. రెండవ సారి ఉల్లంఘన చేసేవారికి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయాలి.

ర్యాష్ డ్రైవింగ్ వద్దు

ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ పోలీసుకు పట్టుబడితే రూ.1000 జరిమానా విధిస్తారని తెలిసినా అదే దారిలో వెళుతున్నారు. ప్రధానంగా యువత మితిమీరిన వేగంతో దూకుపోతున్నారు. వారిని పట్టుకోవాలని పోలీసులు ప్రయత్నించినా అడ్డదిడ్డంగా పోతూ ఇతరులకు ప్రమాదాలను కలిగిస్తున్నారు. వీరిపై తల్లిదండ్రులు నియంత్రణ ఉండాలి. ఇలా డ్రైవింగ్ చేసేవారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వాలి. మళ్లీ అదే తప్పు చేస్తే లైసెన్స్ రద్దు చేయాలి. అయినా మారకుండా ఉంటే జైలుకు పంపించాలి.

ద్విచక్ర వాహనం బోల్తా

- లారీ కింద పడి బాలుడి దుర్మరణం



మృతిచెందిన బాలుడు (ఇన్‌సెట్) గౌరీశంకర్(ఫైల్)

మదనపల్లె రూరల్ : ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడడంతో బాలుడు లారీ కింద పడి దుర్మరణం చెందాడు. ఈ సంఘటన మదనపల్లె మండలం బసినికొండ పంచాయతీ డ్రైవర్స్ కాలనీలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. పుంగనూరు మండలం చంద్రమాకుల పల్లెకు చెందిన దామోదర్ కుమారుడు గౌరీశంకర్ (14) స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామంలో స్నేహితులు లోకేష్(20), రెడ్డికుమార్ (15)తో కలిసి వినాయకుడి విగ్రహం ఏర్పాటుచేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడ జరిగిన పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. శనివారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో పూజకు సంబంధించి సామగ్రి కోసం ముగ్గురూ ద్విచక్ర వాహనంలో మదనపల్లెకు బయలుదేరారు. మార్గమధ్యంలో మదనపల్లె మండలంబసినికొండ పంచాయతీ డ్రైవర్స్ కాలనీ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ క్రమంలో గౌరీ శంకర్ ఎదురుగా వస్తున్న లారీ కింద పడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. స్నేహితులు లోకేష్, రెడ్డికుమార్‌కు స్వల్పగాయాలయ్యాయి. వీరిని స్థానికులు మదనపల్లె ఏరియా ఆస్పత్రికి తరలించారు. సాయంత్రం సమయంలో వర్షం కారణంగా రోడ్డు తడిసి ఉండడం, ద్విచక్ర వాహనం బ్రేకు వేసినా నిలవకపోవడంతోనే ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు తెలిపారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో ఆ తల్లిదండ్రులు చేస్తున్న రోదనలు చూసి స్థానికులు కంటతడి పెట్టారు. రూరల్ ఎస్‌ఐ సునీల్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి శవపరీక్షల అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు.

వివాహిత ఆత్మహత్య



మృతి చెందిన పల్లవి

సదుం: భర్తతో మనస్పర్ధలతో జీవితంపై విరక్తి చెందిన భార్య ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన సదుం మండలంలో ఆదివారం వెలుగుచూసింది. స్థానికుల కథనం మేరకు.. దొడ్డివారిపల్లెకు చెందిన హరికిషోర్‌కుమార్‌రెడ్డికి వైఎస్‌ఆర్ కడప జిల్లా సంబేపల్లె మండలం రెడ్డిమల్లువారిపల్లెకు చెందిన పల్లవి (30)తో మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో పల్లవి ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషం తినింది. గమనించిన స్థానికులు ఆమెను ప్రైవేటు వాహనంలో సదుం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిశీలించిన వైద్యులు ఆమె అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. పల్లవి మృతిపై తమకు అనుమానం ఉన్నట్లు తల్లి చంద్రకళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అల్లుడు తమ కుమార్తెను చిన్న చిన్న విషయాలతోపాటు అదనపు కట్నం కోసం వేధించేవాడని పేర్కొంది. దీంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నాగరాజు తెలిపారు. తహసీల్దారు హనుమంతనాయక్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

అప్పులే బలిగొన్నాయా..?

- రైతు ఆత్మహత్యతో వీధిన పడిన కుటుంబం
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న గ్రామస్తులు



దామోదరం యాదవ్ (ఫైల్)

పుత్తూరు: వ్యవసాయంలో వరుస నష్టాలు రావడం.. సాగు కోసం ప్రైవేట్ వ్యక్తుల వద్ద తీసుకున్న అప్పులకు వడ్డీలు పెరిగిపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతు ఆత్మహత్యకు పాల్పడినట్టు గ్రామస్తులు చెబుతున్నారు. పుత్తూరు మున్సిపాలిటీలోని నెత్తంకు చెందిన దామోదరం యాదవ్ (46) శనివారం ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. అతనికి మూడెకరాల పొలం ఉంది. ఆ భూమికి అన్నదమ్ముల మధ్య భాగపరిష్కారం కాకపోవడంతో పట్టాదారు పాసుపుస్తకాలు పూర్వీకుల పేరునే ఉన్నాయి. ఈ క్రమంలో బ్యాంక్ నుంచి రుణం పొందలేకపోయారు. దామోదరం యాదవ్ 2014 నుంచి వరి సాగుచేస్తున్నాడు. ప్రతిసారీ పంట నష్టం వస్తోంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి అప్పు తీసుకుని ఈ ఏడాది మళ్లీ పంట సాగుచేశాడు. విధి వక్రించి పంట నష్టం సంభవించింది. అప్పులు, వడ్డీలు కలిపి రూ.10 లక్షలకు చేరాయి. రుణదాతల ఒత్తిళ్లు పెరిగాయి. దిక్కుతోచని స్థితిలో అతను శనివారం నారాయణవనం మండలంలోని ఒక మామిడి తోటలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య జి.మీనా, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రైతు ఆత్మహత్యతో ఆ కుటుంబం వీధిన పడింది. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పెళ్లి పత్రికలు పంచి వస్తూ కానరాని లోకాలకు

- ఆగిఉన్న లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనం
- పెళ్లి కుమారుడి దుర్మరణం
- పెళ్లి ఇంట విషాదం



బాలయ్య(ఫైల్)

ఆ యువకుడికి మరో మూడు రోజు ల్లో పెళ్లి. తండ్రి పక్షవాతంతో బాధ పడుతుండడంతో తనే బంధువులకు పెళ్లి పత్రికలు అందజేసేందుకు వెళ్లాడు. అందరినీ పెళ్లికి ఆహ్వానించాడు. తిరిగి ఇంటికి బయలుదేరాడు. ఆగి ఉన్న లారీని ఢీకొని దుర్మరణం పాలయ్యాడు. ఈ ఘటన మండలంలోని కాదలూరు వద్ద శనివారం రాత్రి చోటు చేసుకుంది.

కాదలూరు(తడ): వరదయ్యపాళెం మండలం కారిపాకం గ్రామానికి చెందిన కొండేటి బాలయ్య(24) తడ మం డలం కొండూరు పంచాయతీ సుందరపురం వద్ద ఉన్న ఓ ప్రైవేటు సంస్థలో పని చేస్తున్నాడు. అతనికి ఈ నెల 30న వివాహం నిశ్చయమైంది. తండ్రి పక్షవాతంతో బాధపడుతుండడంతో తనే బంధువులకు పెళ్లి పత్రికలు పంచుతున్నాడు. పెళ్లి సమయంలో సెలవులు కావాల్సి ఉండడంతో విధులు ముగిశాక బైక్‌పై తిరుగుతూ బంధువులను ఆహ్వానిస్తున్నాడు. ఈ క్రమంలోనే శనివారం విధులకు హాజరైన బాలయ్య సాయంత్రం సూళ్లూరుపేట పరిసర ప్రాంతాల్లోని బంధువులకు పత్రికలు పంచి రాత్రి ఇంటికి తిరుగు ప్రయాణమయ్యాడు. వర్షం కురుస్తున్నా ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో కాదలూరు వద్ద జాతీయ రహదారిపై ప్రమాదానికి గురై ఆగి ఉన్న లారీ కనిపించలేదు. దాన్ని ఢీకొన్నాడు. తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ వెంకటేశ్వరరావు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆదివారం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మరో మూడు రోజుల్లో పెళ్లి పీటల మీద కూర్చోవాల్సిన బాలయ్య తిరిగిరాని లోకాలకు చేరడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు.

వినాయకుని నిమజ్జనంలో అపశ్రుతి

బురదలో కూరుకుపోయి వ్యక్తి మృతి



మృతిచెందిన శంకర్‌రెడ్డి

గంగాధరనెల్లూరు : వినాయక విగ్రహం నిమజ్జనంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని వింజం పంచాయతీ ఆవలకండిగ గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఆవలకండిగ గ్రామంలో శుక్రవారం వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆదివారం నిమజ్జనం చేసేందుకు విగ్రహాన్ని చెరువు వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. నిమజ్జనం చేసే సమయంలో అవలకండిగ గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి (57) అదుపు తప్పి చెరువులో పడిపోయాడు. బురద ఉండడంతో కూరుకుపోయి ఊపిరి ఆడకుండా మృతి చెందాడు. ఎస్‌ఐ లక్ష్మీరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

నేడు డయల్ యువర్ ఎస్పీ

చిత్తూరు (అర్బన్): జిల్లాలోని ప్రజలు వారి సమస్యలను ఫోన్ ద్వారా ఎస్పీ దృష్టికి తీసుకురావడానికి సోమవారం డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహిస్తామని చిత్తూరు ఎస్పీ ఎస్వీ.రాజశేఖర్‌బాబు తెలిపారు. చిత్తూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యలను 08572–234000కు తెలపాలన్నారు.

పోలీసు గ్రీవెన్స్..

శాంతి భద్రతలకు సంబంధించి ఫిర్యాదులు, సూచనలు ప్రజల నుంచి స్వీకరించడానికి సోమవారం ప్రత్యేక పోలీసు గ్రీవెన్స్‌డే జరుగుతుంది. చిత్తూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు జరిగే గ్రీవెన్స్‌లో ప్రజలు వారి సమస్యలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లవచ్చు.

పోలీసులకు..

ఇక పోలీసుల సమస్యలు పరిష్కరించడానికి ప్రతి సోమవారమూ సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు 'డయల్ యువర్ ఆఫీసర్'ను నిర్వహిస్తారు. ఇందులో పోలీసులు వారికున్న శాఖాపరమైన ఇబ్బందులు, పరిపాలన సమస్యలను 08572–240443కు ఫోన్ చేసి చెప్పవచ్చు.

ఎస్వీయూలో నేడు క్యాంపస్ ఇంటర్వ్యూలు

యూనివర్సిటీక్యాంపస్ : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎస్వీయూలోని మోడల్ కెరీర్ సెంటర్‌లో సోమవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ లోకనాథం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ, హాస్పిటల్స్ నిర్వహిస్తున్న ఈ ఇంటర్వ్యూలకు బీకాం, బీఎస్సీ, బిఫార్మసీ, డి ఫార్మసీ, ఎన్ ఫార్మసీ పూర్తయిన వారు హాజరుకావచ్చునని పేర్కొన్నారు. ఎంపికై న వారికి రూ.8వేల నుంచి 15వేల మధ్య వేతనం ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు 7997008877ను సంప్రదించాలని తెలిపారు.

ఆలయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కొటేషన్ల ఆహ్వానం

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి పరిసర ప్రాంతాల్లో ఉన్న దేవాదాయ శాఖకు సంబంధించిన వివిధ ఆలయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆసక్తి ఉన్న సీసీ కెమెరా ఏజెన్సీల నుంచి కొటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు గ్రూపు దేవస్థానాల ఈవో కె.రామచంద్రారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఆలయాల్లో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని, వీటిని నివారించడంతో పాటు దొంగలను పట్టుకోవడానికి, భక్తుల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పల్లివీధిలోని వేశాలమ్మ ఆలయం, పాత తిరుచానూరు రోడ్డులోని అంకాళమ్మ ఆలయం, శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, తిరుచానూరు పంచాయతీ యోగిమల్లవరంలోని శ్రీపరాశరేశ్వరస్వామి ఆలయాల్లో కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న సీసీ కెమెరా ఏజెన్సీలు తమను సంప్రదించి కొటేషన్లు ఇవ్వాలని కోరారు.

రేపటి నుంచి ఐసెట్ చివరి విడత కౌన్సెలింగ్

తిరుపతి ఎడ్యుకేషన్ : ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఐసెట్ పరీక్ష ఫలితాల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఈ నెల 29, 30 తేదీల్లో చివరి విడత కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. తిరుపతిలోని ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నట్లు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, ఐసెట్ జిల్లా కన్వీనర్ కె.వెంకట్రామిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు కౌన్సెలింగ్‌కు హాజరుకాని విద్యార్థులు ఆయా తేదీల్లో హాజరై సర్టిఫికెట్లను పరిశీలన చేయించుకోవాలని తెలిపారు. ఇదివరకు కళాశాలల్లో చేరిన వారు కళాశాల, బ్రాంచ్‌లు మార్పుచేర్పులు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

అయ్యప్ప భక్తుల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు

తిరుపతి అర్బన్: జిల్లా నుంచి శబరిమలై వెళ్లే భక్తుల కోసం కేరళలోని వివిధ పోలీస్, రైల్వే, హైవే శాఖల్లో ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచారు. తమకు అయ్యప్ప యాత్రలో ఎదురయ్యే ఇబ్బందులు, సమస్యలపై జనవరి నెలాఖరు వరకు అందుబాటులో ఉండే ఈ నంబర్ల ద్వారా ఆయా ప్రాంతాల్లోని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవచ్చు.

టోల్‌ఫ్రీ నంబర్ :	1800–425–6656(రాష్ట్ర దేవాదాయ శాఖ)
పోలీస్ కంట్రోల్ రూం(పంబ) :	04735–203386
పోలీస్ కంట్రోల్ రూం(సన్నిధానం) :	04735–202016
పోలీస్ స్టేషన్(పంబ) :	04735–203412
పోలీస్ స్టేషన్(సన్నిధానం) :	04735–202014
హైవే అలర్ట్(కేరళ పోలీస్) :	098461 00100
రైల్వే అలెర్ట్(కేరళ పోలీస్) :	098462 00200
హైవే పోలీస్(పథనంథిట్ట) :	04735–202101

16 నుంచి అప్పలాయగుంటలో పవిత్రోత్సవాలు

తిరుపతి అర్బన్ : టీటీడీకి అనుబంధంగా నిర్వహిస్తున్న అప్పలాయగుంటలోని ప్రసన్నవేంకటేశ్వరస్వామి ఆలయంలో సెప్టెంబర్ 16 నుంచి 18వ తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ డిప్యూటీ ఈవో మునిరత్నంరెడ్డి తెలిపారు. 15న అంకురార్పణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మృత్స్యంగ్రహణం, సేవాధిపతి ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. మూడు రోజుల పాటు ఉదయం స్నపన తిరుమంజనం, సాయంత్రం వీధి ఉత్సవం నిర్వహిస్తారన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విమాన ప్రయాణ వేళలు (సోమవారం)

1. హైదరాబాద్– తిరుపతి	స్పైస్‌జెట్	ఉ:8.10గంటలకు
2.తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	ఉ:8.30గంటలకు
3. హైదరాబాద్–తిరుపతి	ట్రూజెట్	ఉ:9.00గంటలు
4. తిరుపతి–హైదరాబాద్	ట్రూజెట్	ఉ:9.25గంటలు
5. హైదరాబాద్–తిరుపతి	స్పైస్‌జెట్	ఉ:10.45గంటలు
6. తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	ఉ:11.10గంటలు
7. విశాఖపట్నం–తిరుపతి	ఎయిర్ ఇండియా	ఉ:11.00గంటలు
8.తిరుపతి–విశాఖపట్నం	ఎయిర్ ఇండియా	ఉ:11.20గంటలు
9. హైదరాబాద్–తిరుపతి	ట్రూజెట్	మ:12.,20గంటలు
10. తిరుపతి–హైదరాబాద్	ట్రూజెట్	మ:12.45గంటలు
11.హైదరాబాద్–తిరుపతి	ఎయిర్ ఇండియా	మ:13.45గంటలు
12. తిరుపతి–హైదరాబాద్	ఎయిర్ ఇండియా	మ:14.20గంటలు
13. తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	మ:13.55గంటలు
14. తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	మ:14.15గంటలు
15. హైదరాబాద్–తిరుపతి	ఎయిర్‌కోస్టా	మ:15.35గంటలు
16.తిరుపతి–హైదరాబాద్	ఎయిర్‌కోస్టా	సా:16.00గంటలు
17. హైదరాబాద్–తిరుపతి	స్పైస్‌జెట్	సా:18.55గంటలు
18.తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	రాత్రి 19.15గంటలు
19. హైదరాబాద్–తిరుపతి	స్పైస్‌జెట్	రాత్రి20.05 గంటలు
20 తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	రాత్రి20.25గంటలు

తిరుపతి బులియన్

బంగారం	
24 క్యారెట్లు 10 గ్రాములు	₹ 30,210
22 క్యారెట్లు ఒక గ్రాము	₹ 2,774
వెండి	
హోల్‌సేల్ ధర (కిలో)	₹ 40,060
రిటైల్ వెండి ఒక గ్రాము	₹ 41.70

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

చికెన్ (సుగుణ)

కిలో, రూ.లలో

ఫాంగేట్	రిటైల్	డ్రస్ట్	స్కిన్‌లెస్
86	96	136	151

మటన్, గుడ్ల ధరలు

మటన్ (1కిలో) తిరుపతిలో	₹ 460.00
కోడిగుడ్లు(100) చిత్తూరులో	₹ 375.00
చెన్నై	
కోడిగుడ్లు (100) హోల్‌సేల్	₹ 382.00

వాతావరణం

రానున్న 24 గంటల్లో పశ్చిమ తీరం, తెలంగాణలో అక్కడక్కడ, దక్షిణ చత్తీస్‌గఢ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవచ్చు. తూర్పు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు, ఒడిశా, మధ్య, ఈశ్యాన భారతంలో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

చిత్తూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

[illegible]

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.7	24.8
కోల్‌కతా	32.9	26.7
బెంగళూరు	26.5	21.0
ముంబై	29.8	25.2
చెన్నై	32.9	25.8

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
కాకినాడ	33.1/26.7	విజయవాడ	30.9/26.0
అనంతపురం	33.1/24.1	శ్రీకాకుళం	30.8/26.6
చిత్తూరు	33.0/26.2	విజయనగరం	30.8/26.6
తిరుపతి	33.0/26.2	కరీంనగర్	30.8/25.5
విశాఖపట్నం	31.8/27.6	గుంటూరు	30.4/25.0
నెల్లూరు	31.8/26.1	నిజామాబాద్	30.4/23.7
ఆదిలాబాద్	31.8/25.6	వరంగల్	30.3/25.0
నల్లగొండ	31.2/25.0	మహబూబ్‌నగర్	30.3/23.0
ఒంగోలు	31.1/26.6	హైదరాబాద్	30.2/23.0
కడప	31.1/25.0	రంగారెడ్డి	30.2/23.0
ఏలూరు	31.0/26.8	కర్నూలు	30.1/23.1
రాజమండ్రి	31.0/26.8	ఖమ్మం	29.8/21.6
తాడేపల్లిగూడెం	31.0/26.8	మెదక్	29.1/21.2

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30 నంద్యాల జడ్జిమెంట్
మ.12.00 నంద్యాల జడ్జిమెంట్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 పండగ వేళ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్

ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా




మూవీస్ నౌ

ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో

ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐరన్ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్

ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్

ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్

ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసియత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

సాక్షి
5 చిత్తూరు | సోమవారం | ఆగస్టు | 28 | 2017

మన చిత్తూరు

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు
లోకనాథం (అర్బన్) - 98855 06087, సుధాకర్‌నాయుడు (కలెక్టరేట్) - 91778 67505, శివప్రసాద్ (ఎడ్యుకేషన్) - 94911 69347
బాలసుందరం (రూరల్) - 9440939873, కిషోర్ (గుడిపాల) - 9440703956, హరీష్ (కార్పొరేషన్) - 81063 28325



బై..బై గణేశా..!

- నగరంలో కనుల పండువగా గణేశుడి శోభాయాత్ర
- జనసంద్రమైన కట్టమంచి చెరువు
- వందలాది విగ్రహాల నిమజ్జనం

చిత్తూరు రూరల్: నగరంలో వినాయక చవితి వేడుకలు మూడోరోజు నిమజ్జనంతో ఘనంగా ముగిశాయి. గణపతి బప్పా మోరియా అన్న నినాదాలతో నగరం, గ్రామాలు మారుమోగాయి. గణపతి ప్రతిమలను యువత కోలాహలం మధ్య జలధికి చేర్చారు.

చిత్తూరు నగరంలో పలుచోట్ల ఆదివారం వినాయక నిమజ్జనం అట్టహాసంగా నిర్వహించారు. వీధుల్లో డప్పువాయిద్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ స్వామివారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. యువకులు, చిన్నారులు పెద్దలు ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. గణేష్ మహరాజ్ కీ.. జై అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. రంగులు, రంగు నీరు చల్లుకున్నారు. కట్టమంచి చెరువులో నిమజ్జనోత్సవాన్ని పూర్తి చేశారు.

జనసందోహం..

భక్తుల రాకతో కట్టమంచి చెరువు కిటకిటలాడింది. నిమజ్జన కార్యక్రమం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమై రాత్రి వరకు కొనసాగింది. నగరపాలక అధికారులు కట్టమంచి చెరువులో విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు కావాల్సిన ఏర్పాట్లను చేశారు. భారీ విగ్రహాలను చెరువులోకి వదిలేందుకు క్రేన్లను అందుబాటులో ఉంచారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



చిత్తూరులోని కట్టమంచి చెరువులో నిమజ్జనాన్ని తిలకిస్తున్న ప్రజలు, (ఇన్‌సెట్) క్రేను సాయంతో విగ్రహాన్ని నీటిలోకి తీసుకెళ్తున్న సిబ్బంది

నిమజ్జనంలో నగరపాలక కమిషనర్

వినాయచవితిని పురస్కరించుకుని నగరపాలక కమిషనర్ బాలసుబ్రమణ్యం తన నివాసంలో మట్టి గణపతిని కొలువుదీర్చారు. శాస్త్రోక్తంగా మూడు రోజుల పాటు విశేష పూజలు చేశారు. ఆదివారం సాయంత్రం కట్టమంచి చెరువులో గణపయ్యను జలాధికి తరలించారు.

రూ.59 వేలు పలికిన దుర్గానగర్ గణేష్ లడ్డు

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని దుర్గానగర్ కాలనీలో వినాయక చవితిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన గణేష విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించిన లడ్డూవేలం పాటకు అనూహ్య స్పందన లభించింది. వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకెళ్లేప్పుడు గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు, స్థానిక కార్పొరేటర్ వెంకటరమణ ఆధ్వర్యంలో లడ్డూను వేలం వేశారు. దీన్ని మురళీనాయుడు అనే వ్యక్తి రూ.59 వేలకు దక్కించుకున్నారు.



గుడిపాల: నిమజ్జన వేడకల్లో యువత కేరింతలు

గుడిపాలలో..




నిమజ్జనోత్సవం నిర్వహిస్తున్న యువకులు

గుడిపాల: మండల పరిధిలోని పలు గ్రామాల్లో మూడోరోజైన ఆదివారం వినాయక నిమజ్జనోత్సవం ఘనంగా జరిగింది. వసంతాపురం, 197రామాపురం, కొత్తపల్లె, 190 రామాపురం, దళవాపల్లె, పిళ్లారికుప్పం, బొమ్మసముద్రం, గుడిపాల, మిట్ట ఇండ్లు, మరకాలకుప్పం, తదితర గ్రామాల్లో యువకులు పెద్దఎత్తున శోభాయాత్రలో పాల్గొన్నారు. బ్యాండ్‌మేళాలు, టపాకాయలు పేల్చుతూ.. విద్యార్థులు నృత్యాలు చేశారు. నీటి కుంటలు, చెరువులలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. డప్పు వాయిద్యాల నడుమ వేడుకలు చేసుకున్నారు.






నిమజ్జనోత్సవంలో చిత్తూరు నగర వాసుల కోలాహలం







వైభవంగా శత చండీయాగం



యాగ మండపంలో కొలువుదీరిన శ్రీ అన్నపూర్ణేశ్వరి అమ్మవారిని దర్శించుకుంటున్న డాక్టర్ మేడసాని మోహన్ తదితరులు

తిరుచానూరు: లోకకల్యాణార్థం ఈ నెల 23వ తేదీ నుంచి శిల్పారామంలో పాంచాహ్నిక దీక్షగా చేపట్టిన శతచండీ యాగం వైభవంగా జరుగుతోంది. తిరువణ్ణామలైలోని శ్రీ అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమం పీఠాధిపతి శివానంద లహరి స్వామీజీ ఆధ్వర్యంలో దీన్ని ఏర్పాటు చేశారు. ప్రధాన రుత్వికులు మైలవరపు విజయ్‌కుమార్‌శర్మ, మైలవరపు ప్రతాప్‌కుమార్ శర్మ నేతృత్వంలో యాగపూజలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం వేకువజామున యాగ మండపంలో శ్రీఅన్నపూర్ణేశ్వరి అమ్మవారికి విశేష అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలసర్ప దోష శాంతి పూజలు నిర్వహించిన తరువాత యాగశాలలో ఉదయం, సాయంత్రం రెండు పూటలు హోమపూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం పూర్ణాహుతితో శతచండీ యాగం ముగియనుంది. హోమపూజలో డాక్టర్ ఆర్.సుధారాణి, డాక్టర్ మేడసాని మోహన్, తుడా చైర్మన్ నరసింహయాదవ్, నిర్వాహకులు వి.మదన్ మోహన్‌నాయుడు, పి.సందీప్, భక్తులు పాల్గొన్నారు.

నేడు తిరుపతిలో ఎన్‌ఎంయూ ఆత్మీయ సభ

తిరుపతి సిటీ: తిరుపతి ఆర్టీసీ సెంట్రల్ బస్టాండు ఆవరణలో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆత్మీయసభ సోమవారం ఉదయం 11గంటలకు జరుగుతుందని ఆ యూనియన్ జిల్లా ప్రచార కార్యదర్శులు బీఎస్.మణ్యం, శేఖర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆత్మీయ సభలో 200 మంది ఎంప్లాయిస్ యూనియన్‌కు చెందిన కార్మికులు యూనియన్ మాజీ నాయకులు విజయ్‌కుమార్, జ్యోతి సమక్షంలో చేరనున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకు ఎన్‌ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి బీఎస్.బాబుతోపాటు రీజనల్ అధ్యక్ష,కార్యదర్శి అర్జున్, రమణారావు పాల్గొంటారని తెలిపారు. అనంతరం రీజనల్ కమిటీని ఆర్‌ఎంకు పరిచయం చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న డిపోలు, గ్యారేజ్‌ల ఎన్‌ఎంయూ నాయకులు హాజరుకావాలని వారు కోరారు.

ఆర్టీసీ కొరియర్, పార్సిల్ సర్వీస్ ప్రారంభం

- ఆర్‌ఎం. నాగశివుడు




ఆర్టీసీ బస్టాండులో పార్సిల్ సర్వీస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఆర్‌ఎం నాగశివుడు, ఇతర డిపో మేనేజర్లు

తిరుపతి సిటీ: ఆర్టీసీ సెంట్రల్ బస్టాండులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ కొరియర్, పార్సిల్ సర్వీస్‌ను ఆదివారం రీజనల్ మేనేజర్ వి.నాగశివుడు ప్రారంభించారు. గత రెండు దశాబ్దాలకు పైగా ఆర్టీసీలో ఏఎన్‌ఎల్ సంస్థ పార్సిల్ సర్వీస్‌ను నిర్వహించేది. కాగా ఆ సంస్థ కాంట్రాక్ట్ ఈనెల 26వ తేదీకి ముగిసింది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ సంస్థ స్వంతంగా కొరియర్, పార్సిల్ సర్వీస్ ద్వారా ప్రయాణికులకు, ప్రజలకు తక్కువ ఖర్చుతో త్వరగా వస్తువులను చేరవేయాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా ఆర్‌ఎం నాగశివుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సకాలంలో వస్తువలను అందించి ఆదాయాన్ని పెంచుకుని ఆర్టీసీ నష్టాన్ని తగ్గించుకునే దిశగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అందరు సమష్టిగా కృషి చేసి ఆర్టీసీ ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పార్సిల్‌ను బుక్ చేసిన మొదటి కస్టమర్‌కు శ్రీవారి ప్రసాదాన్ని ఉచితంగా ఆర్‌ఎం చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీటీఎం చంద్రశేఖర్, బస్టాండ్ ఏటీఎం భాస్కర్‌రెడ్డి, కమర్షియల్ ఏటీఎం సురేష్‌బాబు, డిపో మేనేజర్లు విశ్వనాథ్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

పైరవీ పరీక్షలు

- నేటి నుంచి దూరవిద్య పీజీ పరీక్షలు
- తెలంగాణలో ప్రైవేట్, ఏపీలో ప్రభుత్వ కళాశాలల్లో..
- పరీక్ష కేంద్రాల కేటాయింపులో అధికారుల పక్షపాత ధోరణి
- అబ్జర్వర్ల నియామకంలో ఇష్టారాజ్యం



యూనివర్సిటీ క్యాంపస్: ఎస్వీయూ దూరవిద్యా విభాగం ద్వారా పీజీ, యూజీ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 2014లో పీజీ, యూజీ కోర్సుల్లో ప్రవేశం పొందిన వారికి చివరి సంవత్సరం, 2015లో అడ్మిషన్ పొందిన వారికి మొదటి సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తున్నారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే ఈ పరీక్షలు సెప్టెంబర్ 14వ తేదీ వరకు జరగనున్నాయి. ఇందుకోసం తెలంగాణలో 12, ఏపీలో 43 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

అంతా పైరవీలే..

దూరవిద్యావిభాగం పరీక్షల్లో పరీక్ష కేంద్రాల కేటాయింపు నుంచి పరీక్ష పరిశీలకుల నియామకం వరకు పైరవీలు భారీగా నడుస్తున్నాయి. సాధారణంగా దూరవిద్యా పరీక్షలు అనగానే మాస్‌కాపీయింగ్ పెట్టింది పేరు. అధ్యయన కేంద్రాలు పోటీపడి మాస్ కాపీయింగ్‌ను ప్రోత్సహిస్తున్నాయనేది బహిరంగ రహస్యం. దీంతో పరీక్షలకు పరిశీలకులుగా వెళ్లే అధ్యాపకుల మధ్య పోటీ నెలకొంది. ఎస్వీయూ పరిధిలో తెలంగాణలో 23, ఏపీలో 92 అధ్యయన కేంద్రాలు ఉన్నాయి. సోమవారం నుంచి ప్రారంభమయ్యే ఈ పరీక్షలకు వెళ్లే పరిశీలకులకు రాచమర్యాదలతో పాటు జేబు నిండా డబ్బులు నింపుకునే అవకాశం ఉంది. దీంతో ఎస్వీయూలోని అధ్యాపకులు పరిశీలకులుగా వెళ్లేందుకు పోటీపడ్డారు. ఇందుకోసం పైరవీలు పెద్దఎత్తున నడుస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. చివరికి ఇద్దరు పాలకమండలి సభ్యులుగా కూడా పరిశీలకులుగా వెళ్లేందుకు యత్నించారు. వీరు హైదరాబాద్‌లోని ఓ పెద్ద పరీక్ష కేంద్రానికి పట్టుబట్టి పరిశీలకులుగా వెళ్లినట్టు సమాచారం.

అధికారులు చెప్పిందే..

ఎస్వీయూ ఆధ్వర్యంలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న దూరవిద్యా పరీక్షలకు సంబంధించి కేంద్రాల కేటాయింపులో అధికారులు పక్షపాత ధోరణిలో వ్యవహరించారన్న విమర్శలు వున్నాయి. ఏటా అధ్యయన కేంద్రం ఉన్న కళాశాలలోనే పరీక్షలు నిర్వహించేవారు. అయితే ఈ ఏడాది తెలంగాణలోని అధ్యయన కేంద్రాలకు ప్రైవేటు కళాశాలల్లో, ఏపీలోని అధ్యయన కేంద్రాలకు ప్రభుత్వ కళాశాలల్లో నిర్వహిస్తున్నారు. దీనిపై అధ్యయన కేంద్రాల కో– ఆర్డినేటర్లు అసంతృప్తితో ఉన్నారు. పరీక్ష కేంద్రాల కేటాయింపులో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శిస్తున్నారు.

హైకోర్టు అక్షింతలు

ఎస్వీయూ దూరవిద్యా పరీక్షలపై హైకోర్టు అక్షింతలు వేసింది. ధర్మవరంలోని అధ్యయన కేంద్రం అభ్యర్థులకు అనంతపురంలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీనిపై అక్కడ చదువుతున్న అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించగా విద్యార్థులు కోరుకున్న చోటే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఈనెల 24న హైకోర్టు ఎస్వీయూ అధికారులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో ధర్మవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పరీక్ష కేంద్రాన్ని మార్చారు. పరీక్షల నిర్వహణ, పరీక్ష కేంద్రాల కేటాయింపులో అధికారుల పక్షపాత ధోరణిని సవాల్ చేస్తూ మరికొందరు కోర్టును ఆశ్రయించనున్నారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పరీక్షలు ఏమాత్రం సవ్యంగా జరుగుతాయన్నది అనుమానమే. కాగా దూరవిద్య ద్వారా వివిధ కోర్సులు చేస్తున్న ప్రభుత్వ టీచర్లు ఇటీవలే బదిలీ జరిగాయని తమకు పరీక్షలు రాసేందుకు వీలుగా పరీక్షలను కొంతకాలం వాయిదా వేయాలని కోరుతున్నారు.

శ్రీకాళహస్తి వెండి హైదరాబాద్‌కు తరలింపు



దేవస్థానంలోని వెండి

శ్రీకాళహస్తిః రాహుకేతు పూజలకు అవసరమైన నాగపడగలు కోసం శ్రీకాళహస్తి దేవస్థానం నుంచి 1690 కేజీల వెండిని ఆదివారం ఓ లారీలో హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్‌లో వెండిని కరిగించి ముద్దలుగా ఇస్తారు. వాటిని శ్రీకాళహస్తి దేవస్థానంలోని మింట్‌లో అవసరమైన సైజ్‌లో నాగపడగలు తయారు చేయనున్నారు. ప్రతి నాలుగు నెలలకు ఓసారి వెండిని హైదరాబాద్‌కు తీసుకుపోవడం కరిగించి.. తిరిగి తీసుకురావడం తర్వాత నాగపడగలు తయారు చేయడం తెలిసిందే. కాగా ఇటీవల భక్తుల రద్దీ అధికంగా వచ్చిన నేపథ్యంలో నాగపడగలు తయారు చేయడానికి కరిగించిన వెండి ముద్దలు స్వల్పంగా ఉండడంతో నాగపడగల కొరత రాకుండా కాస్త ముందుగానే ఈసారి హైదరాబాద్‌కు తరలించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు వెండిని తరలించే లారీతోపాటు పటిష్టమైన భద్రతా సిబ్బంది వాహనాలు వెళ్లాయి.

నేడు కాణిపాకం వినాయకునికి సారె

శ్రీకాళహస్తిః శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం నుంచి కాణిపాకం వినాయకస్వామికి సోమవారం సారెను అందజేయనున్నారు. ఈ సంప్రదాయాన్ని గతేడాది నుంచి దేవస్థానం అధికారులు ప్రవేశపెట్టారు. అయితే ఈ ఏడాది వినాయకచవితి నాడు సారెను ఇవ్వడం కుదరలేదని.. దీంతో సోమవారం అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

అపూర్వ సమ్మేళనం..

- 50 ఏళ్ల తర్వాత మళ్లీ ఒకచోటికి చేరిన చంద్రగిరి ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు



చంద్రగిరి బాలుర పాఠశాల్లో కలుసుకున్న 1966-67 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

చంద్రగిరి: వారంతా 50 సంవత్సరాల క్రితం 12వ తరగతి చదువుకున్న వారు. ఆ తరువాత దేశ, విదేశాల్లో స్థిరపడ్డారు. సుదీర్ఘ విరామం తరువాత తాము ఎక్కడైతే బాల్యం నుంచి బయటకు వచ్చామో అక్కడే అందరూ కలుద్దామని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడవుగా ఆదివారం ఒక వేదికపై కలుసుకున్నారు. దీంతో వారి ఆనందానికి అవదుల్లేవు. ఈ అపూర్వ సమ్మేళనం చంద్రగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల్లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. 1966–67వ సంవత్సరంలో చంద్రగిరి ప్రభుత్వ బాలుర పాఠశాల్లో 12వ తరగతి చదువుకున్న విద్యార్థులు మళ్లీ కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతో పాటు దేశ, విదేశాల్లో ఉన్న చిన్ననాటి స్నేహితులను కలసి వారి గత స్మృతులను నెమరువేసుకుని సంబరపడ్డారు. అనంతరం ఒకరి యోగక్షేమాలను మరొకరు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి ఉపాధ్యాయులైన లక్ష్మణ్ రెడ్డి, నారాయణ రెడ్డి, మునికృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలకు జిరాక్స్ మిషన్, ప్రింటర్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు దశాబ్దాల క్రితం చదువుకున్న స్నేహితులతో కలసి గడిపిన క్షణాలు మరువలేనివన్నారు. ఇటువంటి అరుదైన క్షణం కోసం ఎన్నో ఏళ్లుగా వేచి చూస్తున్నామని వారు ఆనందం వ్యక్తం చేశారు. అప్పట్లో ఎస్ఎస్ఎల్‌సీ ఉండేదన్నారు. ప్రతి సంవత్సరం ఇలా పూర్వ విద్యార్థులు కలిసేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ ప్రభాకర్ రాజు, మునిరామయ్య, శివసుబ్రమణ్యం, మునిరామరెడ్డి, కృష్ణమ నాయుడు, దినకర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమ్మేటివ్ పరీక్షలపై బదిలీల ప్రభావం

- పూర్తికాని సిలబస్
- ఆందోళనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు
- సెప్టెంబర్ 11 నుంచి పరీక్షలు ప్రారంభం

మదనపల్లె సిటీ :

ఉపాధ్యాయుల బదిలీల ప్రభావం సమ్మేటివ్ పరీక్షలపై పడింది. ఇప్పటి వరకు విద్యార్థులకు సిలబస్ అంతంతమాత్రంగానే జరిగింది. బదిలీల ప్రక్రియ పూర్తయి ఆదివారం బదిలీలైన ఉపాధ్యాయులు కొత్త పాఠశాలల్లో చేరనున్నారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో టెన్షన్ మొదలైంది. మరో 14రోజులు పరీక్షలు ఉండటంతో సిలబస్‌పై ఆందోళన మొదలైంది. పరీక్షల నాటికి ఎలాగైనా సిలబస్ పూర్తి చేయాలని అధికారులు హెచ్చరిస్తుండడంతో కట్టె..కొట్టె..తెచ్చె..అని రామాయణాన్ని మూడు ముక్కల్లో చెప్పినట్లు విద్యాబోధన చేసే పరిస్థితి ఉత్పన్నమవుతోంది. బదిలీలు, వరుస పండుగలు, సెలవుల నేపథ్యంలో బోధన పూర్తిగా గాడి తప్పిందని మరోవైపు ఉపాధ్యాయ సంఘాలే చెబుతున్నాయి. పాఠశాలలు ప్రారంభమైన జూన్ నుంచి ఆగస్టు 26 వరకు జరిగిన ఉపాధ్యాయుల బదిలీల ప్రహసనం మూలాన విద్యార్థుల చదువులు అటకెక్కాయి.



పాఠశాలలో స్టడీ అవర్స్‌లో చదువుకుంటున్న విద్యార్థులు

ప్రాథమిక పాఠశాలలు	3,700
ప్రాథమికోన్నత పాఠశాలలు	483
ఉన్నత పాఠశాలలు	612
అన్ని పాఠశాల్లో కలిపి విద్యార్థుల సంఖ్య	3.20 లక్షలు
ఇప్పటి వరకు పూర్తయిన సిలబస్	15శాతమే
సమ్మేటివ్ పరీక్షలు ప్రారంభం	సెప్టెంబర్ 11 నుంచి

టెలి కాన్ఫరెన్సులతో...

ఈనెలలో 21, 22 తేదీల్లో ఉపాధ్యాయులకు టెలి కాన్ఫరెన్సులు పేరుతో రెండు రోజులు కాలాన్ని హరించారు. శుక్రవారం 25 వినాయకచవితి పండుగ వచ్చింది. మరలా ఆదివారం బదిలీల ఉపాధ్యాయులు కొత్త పాఠశాలల్లో చేరాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

సెప్టెంబర్ 11 నుంచి సమ్మేటివ్ పరీక్షలు

సెప్టెంబర్ 11 నుంచి 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులకు సమ్మేటివ్ పరీక్షల షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించింది. సిలబస్ చూస్తే పది శాతం కూడా పూర్తి కాని పరిస్థితి. బోధన అంతంతమాత్రమే. పూర్తయిన సిలబస్ మేరకే సమ్మేటివ్ ప్రశ్నపత్రాలు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

సిలబస్‌కు అనుగుణంగా ప్రశ్నపత్రం



ప్రస్తుతం జరిగిన సిలబస్‌కు అనుగుణంగా ప్రశ్నపత్రాలు సిద్ధ చేసి పరీక్షలను నిర్వహించాలి. అలా ప్రశ్నపత్రాలు సిద్ధం చేస్తే విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉండదు. అధికారులు ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రశ్నపత్రం తయారు చేయాలి.

–పి.ఢిల్లీప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి, ఎస్టీయూ

బదిలీలతోనే ఇబ్బందులు



ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ వేసవిలో ముగించి ఉంటే బాగుండేది. తీరా పాఠశాలల ప్రారంభమయ్యాక దీనికి పూనుకోవడం వలన అన్ని ఇబ్బందులూ ఎదురవుతున్నాయి.

–జి.వి.ప్రసాద్, వైఎస్సార్‌టీఫ్ జిల్లా నాయకులు

సమస్యలు పట్టని ప్రభుత్వం



పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఉపాధ్యాయుల బదిలీల్లో కూడా రోజుకో నిబంధనలతో ఉపాధ్యాయులను గందగోళానికి గురిచేశాయి. ఇప్పుడేమో సమ్మేటివ్ పరీక్షలంటున్నారు. సిలబస్ పూర్తి కాని నేపథ్యంలో పరీక్షలు ఎలా నిర్వహిస్తారు?

–మునిగోటి శ్రీనివాసశర్మ, ఉపాధ్యాయ సంఘ నాయకులు

తిరుమలలో ఆరుగురు దొంగల అరెస్టు



తిరుపతి (అలిపిరి) : తిరుమలలో వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న ఆరుగురిని తిరుమల క్రైం పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. రాంభగీచ కూడలి సమీపంలో తమిళనాడుకు చెందిన సత్యకుమార్, తిరుమలకు చెందిన గిరికుమార్, చైతన్యను అరెస్టు చేశారు. వారి నుంచి 68 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే వెంగమాంబ అన్నదాన సత్రం వద్ద కర్ణాటకకు చెందిన పవన్ కుమార్, రవిని అరెస్టు చేశారు. అదే ప్రాంతంలో మరొక వ్యక్తి రవిని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి 8 గ్రాముల బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్, రూ.5 వేలు స్వాధీనం చేసుకున్నారు.

బ్రహ్మోత్సవాలకు హెలీ టూరిజం

- టూరిజం డీవీఎం సురేష్‌కుమార్‌రెడ్డి



బి.కొత్తకోట : శ్రీవారి బ్రహ్మోత్సవాల నాటికి తిరుపతి నుంచి సీమ జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలకు హెలీ టూరిజం సిద్ధం కానుందని పర్యాటకశాఖ తిరుపతి డివిజనల్ మేనేజర్ ఆర్‌వీ.సురేష్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఆదివారం బి.కొత్తకోట మండలం హార్సిలీహిల్స్‌కు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒక ప్రైవేట్ హెలికాప్టర్ సంస్థతో టూరిజం శాఖకు అవగాహన ఒప్పందం కుదిరిందన్నారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో హెలిప్యాడ్ నిర్మించనున్నట్లు చెప్పారు. ఇక్కడినుంచి కాణిపాకం, శ్రీకాళహస్తి, గండికోట, శ్రీశైలం, హార్సిలీహిల్స్‌లకు సందర్శకులను హెలికాప్టర్‌లో తరలిస్తామన్నారు. ప్రయాణ చార్జీని శాఖ ఎండీ నిర్ణయిస్తారన్నారు. కాణిపాకం, శ్రీకాళహస్తి మినహా మిగిలిన ప్రాంతాలకు హెలిపాడ్‌లను సిద్ధం చేయాల్సి ఉందన్నారు. హార్సిలీహిల్స్‌లో రూ.2కోట్లతో చేపట్టే గదుల ఆధునికీకరణ కోసం మాక్‌రూం పనులు పూర్తి చేయించామన్నారు. దీనికి గ్రీన్‌సిగ్నల్ వస్తే ఇదే తరహాలో మిగిలిన గదుల నిర్మాణాల కోసం టెండర్లు ఆహ్వానిస్తాన్నారు. రూ.90 కోట్లతో తిరుపతిలో నిర్మిస్తున్న పాకశాస్త్ర కళాశాల పనులు వచ్చే మార్చికి పూర్తవుతాయన్నారు. కుప్పం యూనిట్‌ను ప్రైవేటుకు అప్పగించడంతో అక్కడి సామగ్రిని హార్సిలీ హిల్స్, పలమనేరు, శ్రీకాళహస్తి యూనిట్లకు తరలించామన్నారు. పలమనేరు హోటల్ ఆదాయం రోజుకు రూ.35వేలు వస్తోందన్నారు. జిల్లా పర్యాటక ఆదాయం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.11.5 కోట్లు లభించిందన్నారు. కర్ణాటక ఆర్టీసీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుని ఇప్పటివరకు బెంగళూరు –తిరుమల ప్యాకేజీలు నిర్వహిస్తున్నామని, ఇదే కోవలో కొత్తగా మైసూర్ –తిరుమల ప్యాకేజీని ప్రారంభిస్తున్నామని చెప్పారు.

టమాట సాగుపై జర్మనీ డాక్యుమెంటరీ



- పంటను పరిశీలించి చిత్రీకరించిన జర్మనీ ప్రతినిధులు
- త్వరలో బీబీసీలో ప్రసారం

కుదురుచీమనపల్లె వద్ద కూలీలతో మాట్లాడుతున్న జర్మనీ ప్రతినిధులు

రామసముద్రం: టమాట పంట సాగు, యాజమాన్యం, సస్యరక్షణ పద్ధతులను జర్మనీ దేశ ప్రతినిధులు ఆదివారం పరిశీలించారు. అంతేకాకుండా దీనినో డాక్యుమెంటరీగా చిత్రీకరించారు. మహిళా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జర్మనీకి చెందిన గ్లోరియా, లోహా, పాల్, పీటర్, హరిత వినూత్న కేంద్ర పథకం భారతదేశ ప్రాజెక్టు సంచాలకులు జోనాథన్ వచ్చారు. కుదురు చీమనపల్లె వద్ద రైతులు ఈశ్వర్‌రెడ్డి, పీసీ.రెడ్డెప్పరెడ్డి, చంద్రారెడ్డికి చెందిన టమాట పంటను పరిశీలించారు. పంట సాగు చేసే విధానం, కాయలు కోయడం, పార్శిల్ చేయడం, మల్చింగ్ విధానం, తీగలు కట్టే విధానం, లింగాకర్షణ విధానం, ట్రేలల్లోకి కాయలు వేసే విధానం..మొదలైన వాటిని పరిశీలించి వీడియో రికార్డ్ చేశారు. కూలీల కష్టాలు, గిట్టుబాటు కూలి, పనులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మినికి గ్రామంలో వాసుదేవరెడ్డి నిర్వహిస్తున్న నర్సరీను పరిశీలించి నారు తయారీ విధానం, యాజమాన్య పద్ధతులు, వ్యాపారం వివరాలను సేకరించి రికార్డు చేశారు. రికార్డు చేసిన డాక్యుమెంటరీని ప్రపంచ వ్యాప్తంగా బీబీసీ చానెల్‌లో ప్రసారం చేస్తామని, తద్వారా ఇతర దేశాలలోని రైతులకు మన యాజమాన్య పద్ధతులను పరిచయం చేయడమే ముఖ్యోద్దేశమన్నారు. అలాగే మహిళా అభివృద్ధి సంస్థ చేపట్టిన కార్యక్రమాల్లో ఉత్తమ ఆచరణ పద్ధతులను కూడా రికార్డు చేసి హరిత వినూత్న హరిత కేంద్ర పథకం ద్వారా ప్రపంచానికి చూపించడంలో సంస్థ చేపట్టిన కార్యక్రమం ఒకటని ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఎస్. ప్రహ్లాద తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది వినాయక రెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



సాగు చేసిన టమాట పంటను పరిశీలిస్తున్న జర్మనీ ప్రతినిధి లోహా

రెడ్డెప్పనాయుడు కాలనీ అభివృద్ధికి కృషి



- సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం
- ప్రతి ఇంటి వద్దా మొక్కలు నాటండి
- ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి

కాలనీలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి

మదనపల్లె రూరల్: పట్టణంలోని రెడ్డెప్పనాయుడు కాలనీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి చెప్పారు. రాటకొండ రెడ్డెప్పనాయుడు కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్, మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. మ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోనే రెడ్డెప్పనాయుడు కాలనీ ప్రశాంతతకు మారుపేరన్నారు. కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు, ఆర్చ్ నిర్మాణానికి విరాళం అందజేస్తానని హామీ ఇచ్చారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో భాగంగా ప్రతి ఒక్కరూ విధిగా ఇళ్ల ముందు మొక్కలు నాటాలని సూచించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, అసోసియేషన్‌కు శాశ్వత భవనం నిర్మించేందుకు సహకరించాలని కోరారు. ఈ–సేవ వెనుక వైపు ఉన్న ప్రభుత్వ స్థలం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ సాధ్యాసాధ్యాలను పరిశీలించి, తనవంతు సహకారమందిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ మాట్లాడుతూ కాలనీలో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలకు మున్సిపాలిటీ నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయిస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ, తన హయాంలో రెడ్డెప్పనాయుడు కాలనీ అభివృద్ధి జరగడం సంతోషంగా ఉందన్నారు.

నూతన కార్యవర్గం ఎంపిక

రెడ్డెప్పనాయుడు కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని కాలనీ పెద్దలు హరినాథరెడ్డి, శ్రీరాములు నాయుడు సమక్షంలో ఎంపిక చేశారు. అధ్యక్షులుగా డాక్టర్ బి.ద్వారకనాథరెడ్డి, ఉపాధ్యక్షులుగా కంభం నాగభూషణరెడ్డి, కార్యదర్శిగా యోగానంద్, కోశాధికారిగా శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ భావన, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు రాటకొండ ఆనంద్, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

సౌత్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభం

మదనపల్లె సిటీ : క్రీడలు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని రెవరెండ్ రఫైల్ బాబు అన్నారు. మదనపల్లె రూరల్ మండలం ఆరోగ్యవరంలో ఆదివారం అలెగ్జాండర్ స్మారక సౌత్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, మదనపల్లె క్రీడలకు పెట్టింది పేరని, ఎంతో మంది క్రీడాకారులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో రాణించారన్నారు. శానిటోరియానికి చెందిన యువకులు ఫుట్‌బాల్ క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విమలా పీటర్, కాంచన, ప్రిసిల్లా, ఆర్గనైజర్లు జాన్, న్యాసి, క్రీడాకారులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఫుట్‌బాల్ పోటీలు

టోర్నమెంట్‌లో నాలుగు రాష్ట్రాల నుంచి 22 జట్లు పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్‌లో విజేతలకు రూ.లక్ష ప్రైజ్ మనీగా అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. సోమవారం మదనపల్లె–ఏలూరు, గద్వాల్–నాయుడుపేట, కడప–ఆరోగ్యవరం, వేలూరు–పరిగి జట్లు తలపడనున్నట్లు తెలిపారు.



పి.రాధ, మదనపల్లె



చరణ్‌సాయి, పూతలపట్టు



ముని, వీరభద్రకాలనీ, చిత్తూరు



భార్గవాచారి, మదనపల్లె



కె.లహరి, పుంగనూరు


జి.కృష్ణమూర్తి,

జిల్లాలో ని
పెద్ద పీట
మట్టిగణ
అనంతర



జె.పద్మజ, కొర్లగుంట, తిరుపతి



చౌడెపల్లె జెడ్పీటీసీలో మట్టి వినాయకుడి విగ్రహంతో సెల్ఫీ దిగిన రుక్మిణమ్మ



రేణిగుంటలో మట్టి వినాయకునికి పూజలు చేస్తున్న చాముండేశ్వరమ్మ



రంగస్వామి, తిరుపతి



స్వాతి, బాలాజీ కాలనీ, తిరుపతి




ప్రశాంతి, తిరుపతి



కె.సి. ప్రతిమ, నగరి



సరస్వతి, మదనపల్లె


భాగ్యలక్ష్మి,



డాక్టర్ రజనీ రాజశేఖర్, పలమనేరు



కె.చాణక్య, కరకంబాడీ, రేణిగుంట



ఎస్.తేజసాయి, శ్రీకాళహస్తి



పార్వతమ్మ, న్యూ ఇండియా నగర్, తిరుపతి



వాసు, కొర్లగుంట, తిరుపతి



ఉదయ్‌కుమార్, గుడిపాలమండలం



బి.కె. రెడ్డెప్పరెడ్డి, పలమనేరు



రెడ్డి, పలమనేరు



శ్వేత, పుత్తూరు



అమల, తిరుపతి



శ్రీనివాసులురెడ్డి,


మదనపల్లె


40 నదియా, చెన్నారెడ్డి కాలనీ, తిరుపతి


41 ఎం.స్వాతి, కుప్పం


42 ఎం.వినాయకం, బైరెడ్డిపల్లె


43 కె.రాజ్యలక్ష్మి, తిరుపతి


44 మట్టి గణేషుడితో సతీష్, ప్రకాశం రోడ్, తిరుపతి

ట్టి గణపతికి జేజేలు

భక్తులు మట్టి గణపతికి జేజేలు కొట్టారు. వినాయక చవితి సందర్భంగా 'సాక్షి' పిలుపుమేరకు పెద్ద మనసుతో పర్యావరణానికి వేశారు. మునుపెన్నడూ లేని విధంగా ఈ సారి రసాయన రంగులతోపాటు ప్లాస్టర్ ఆఫ్ పారీస్ వంటి వాటికి స్వస్తి పలికారు. పతిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సెల్ఫీలు దిగి 'సాక్షి'కి పంపారు. వీటిని 'సాక్షి' ప్రచురిస్తుంది. ఉత్సవాల ం యాజమాన్యం వీరిలో లక్కీడిప్ ద్వారా ముగ్గురిని ఎంపిక చేస్తుంది. అనంతరం నగదు బహుమతి అందించనుంది.

– సాక్షి నెట్‌వర్క్


57 మట్టి గణేశుడితో ఫొటో దిగిన తిరుపతిలోని తారకరామానగర్ కు చెందిన గ్రీష్మ


58 మోహన్, వీరభద్రకాలనీ, చిత్తూరు


53 రేణిగుంట


54 భవ్య, భారతంమిట్ట, పాకాల


55 హిమజ, భారతంమిట్ట, పాకాల


56 గీత, కొర్లగుంట, తిరుపతి


59 కె.శిల్పారెడ్డి, బండ్ల వీధి, తిరుపతి


65 కె.చరిత్, పుత్తూరు


66 నరసింహులు, కొర్లగుంట, తిరుపతి


67 మట్టి గణేశుడి విగ్రహంతో ఫొటో సెల్ఫీ దిగిన పీటీఎంకు చెందిన ఏ. మీనా


68 ప్రసాద్‌రెడ్డి, చిన్నగొట్టిగల్లు



మీ వీధిలో లేదా ఇంటిలో మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి 9705347806 నెంబరుకు వాట్సప్ ద్వారా పంపండి. సాక్షి.. కేఆర్ ఆస్పత్రి అందించే బహుమతిని గెలుచుకోండి.. ..ఎంపిక చేసిన చిత్రాన్ని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా..మొబైల్ నెంబరు తప్పని సరిగా తెలియజేయండి. గణపతి ఉత్సవాల నంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం..ముగ్గురు విజేతలకు ఈ నగదును అందిస్తాం..

మన మతం.. పర్యావరణ హితం


తుమ్మలగుంట


75 టి. ప్రసాద్, చిత్తూరు


76 కె.సురేఖ, తిరుపతి


77 లలితమ్మ, మదనపల్లె


78 దామోదర్, కాణిపాకపట్నం


79 నాగభూషణమ్మ, చంద్రగిరి

వేరుశనగ పప్పు చోరీ

నారాయణవనం : మండల కేంద్రమైన నారాయణవనంలోని రైస్‌మిల్లు నుంచి సుమారు రూ.లక్ష విలువైన వేరుశనగ పప్పును దుండగులు శనివారం రాత్రి చోరీ చేసినట్టు నిర్వాహకుడు భీమయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ బాబు మిల్లును పరిశీలించారు. స్థానిక ధర్మ రాజుల ఆలయం సమీపంలోని గోవిందరాజులు, వాసుదేవయ్య మిల్లును భీమయ్య లీజుకు తీసుకుని నడుపుతున్నాడు. శనివారం అర్ధరాత్రి దుండగులు మిల్లు వెనుక భాగంలోని మొదటి అంతస్తులో ఉన్న ఇనుప ద్వారం నుండి లోపలికి ప్రవేశించి అమ్మకానికి సిద్ధంగా ఉన్న వేరుశనగ పప్పును చోరీ చేసినట్టు ఫిర్యాదులో తెలిపారు. శనివారం సాయంత్రం నుంచి వర్షం



చోరీ జరిగిన మిల్లు

కురుస్తుండటంతో తొందరగా మిల్లుకు తాళం వేసి ఇంటికి వెళ్లిపోయామని పేర్కొన్నారు. మూడు మాసాలుగా సుమారు రూ.5 లక్షల విలువైన పప్పు చోరీకి గురవుతోందని తెలిపారు. దీనిపై ఎస్‌ఐ బాబు మాట్లాడుతూ త్వరలో దొంగలను పట్టుకుంటామని తెలిపారు.

ఆరోగ్యం, పర్యావరణం కోసం సైకిల్ ర్యాలీ

తిరుపతి అర్బన్: నిరంతరం విధి నిర్వహణలో ఒత్తిడిగా పనిచేసే టీటీడీ భద్రతా సిబ్బంది, ఎస్పీఎఫ్ కానిస్టేబుళ్లు భక్తులకు మరింత ఉత్సాహంగా సేవలందించేందుకే సైకిల్ ర్యాలీ ద్వారా 25కే రన్ చేపట్టినట్లు టీటీడీ సీవీఎస్‌వో ఆకె.రవికృష్ణ తెలిపారు. ఆదివారం స్థానిక అలిపిరి వద్ద భారతీయ విద్యా భవన్ నుంచి శ్రీనివాస మంగాపురం మీదుగా కేఎంఎం కాలేజీ వరకు 25 కిలోమీటర్ల దూరాన్ని సైకిల్‌పై చేరుకున్నారు. ర్యాలీని అలిపిరి వద్ద సీవీఎస్‌వో జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం విచ్చేస్తున్న భక్తులకు పర్యావరణ పరిరక్షణ, టీటీడీ భద్రతా ఏర్పాట్లపై మరింత అవగాహన పెంచేందుకే ఈ ర్యాలీ ద్వారా సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. ఇందులో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి సీవీఎస్‌వో సైకిళ్లను పంపిణీ చేశారు. మహిళా సిబ్బందికి మూడు విభాగాల్లో బహుమతులు పంపిణీ చేశారు.



సైకిల్ ర్యాలీలో పాల్గొన్న సీవీఎస్‌వో, భద్రతా సిబ్బంది

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ADMISSIONS

■ ఒకే సం॥లో 10th, Inter, Degree, Y/W/ B.Tech, Dip, M.Tech, B.Ed, M.Ed, M.Phil, Ph.d,UGC University-Authorised. Study Cum Exam Center- SBI- Tirupati, 7671012678. [T-2702]

■ అను (VOC) జూనియర్ కాలేజ్, టాఫే బిల్డింగ్ RGT రోడ్డు, తిరుపతి లో10thపాస్/ఇంటర్ ఫెయిల్ విద్యార్థులకు MPHW(F) నర్సింగ్, MLT, కంప్యూటర్ సైన్స్, హోటల్ మేనేజ్‌మెంట్, ఫిజియోథెరఫి కోర్సులకు స్పాట్ అడ్మిషన్స్,9440511697, 0877-2239569. [T-5242]

■ 1st BSC (Nursing) GNM Post, BSC, MSC, SC, ST, BC వాళ్ళకి అతితక్కువ ఫీజు కలదు. Sumana Nursing College, Nellore. Contact: 9642090683, 9110331105 [T-845722]

BEAUTICIAN COURSE

■ తిరుపతిలో 10th చదివిన యువతులకు బ్యూటీషియన్ కోర్సు నేర్పించబడను. కోర్సు పూర్తి కాగానే జాబ్ సెక్యూరిటీ కలదు. సంప్ర : 8328688757. [T2276]

COMPUTER EDUCATION

■ Job Oriented Java Course Free Demo in Aces Tech, Tirupati. Only 10 Members per batch. Register by Calling 8977615145. [T-845933]

DISTANCE EDUCATION

■ X or Inter Fail or Pass లేదా 18 సం॥లు నిండిన వారు రాయలసీమ యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Com (Com. Apli), BBM చేసుకొనే ఆఖరి అవకాశం Exams in Jan/Feb R.S.Hari, TPT ✆ 9247335670 [T-412]

ONE SITTING

■ 10th/Inter Fail? 21yrs Direct Degree (BA,B.Com,B.Sc),Ag B.Sc,B.Tech, Diploma with Regular campus student Exams: Oct17, Education World, TPT, 9515439659. [T-4084]

Real Estate

FLAT FOR SALE

■ తిరుపతి D.R.మహల్ రోడ్డు దగ్గర గ్రీన్ పార్క్ అపార్ట్‌మెంట్ నందు Block No:6, Flat No.203 Wood Work తో ఉత్తర ముఖంగల 1250 Sft గల త్రిబుల్ బెడ్‌రూం House అమ్మబడును. ✆ 9393620304. [T-77]

■ తిరుపతి-రేణిగుంట రోడ్డు నందు R.K.Hundai Showroom వెనుక ప్రదీప్తి రెసిడెన్సీలో 2 & 3 BHK Flats 5th Floor నందు అమ్మకమునకు కలవు. ✆ 96524 30332. [T-71]

■ తిరుపతి కేశవాయనగుంట సత్యసాయిబాబా గుడి దగ్గర GMR Residency (New) నందు 2 BHK & 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: 7382183100, 9900041111. [T-863266]

HOUSE FOR SALE

■ తిరుపతి అవిలాలలో నూతన భవనము స్కూల్, కాలేజి, హాస్టల్, ఆఫీసులకు అనువుగా వున్నది అమ్మబడును. సంప్రదించండి సెల్: 9505525225. [T-845985]

■ తిరుచానూరు, వసుందరనగర్ ప్లాట్ నెం.4 డి.నెం.1-50/39/54, SVP కాలనీ 50 అం॥ల లో 33 అం॥ బిల్డింగ్, కార్ పార్కింగ్‌తో అమ్మబడును. సెల్: 9440879160, 9515729410. [T-5251]

LAND FOR SALE

■ చిత్తూరు జిల్లా కుప్పం మండలం వయా రామకుప్పం ఆరమణి పెంట గ్రామంలో 19,000 బ్రాయిలర్ కోళ్ళఫారం మరియు 15,000 పాత సీమ పెంకులు, లేబర్ రూము, బావి కరెంటుతో సహా 2 ఎకరాలు పైబడిన భూమి అమ్మకమునకు కలదు.08807716086, 08248493716. [T-845530]

PLOT FOR SALE

■ M.M.Homes & Developers వారి తిరుపతి రాయలచెరువు రోడ్డు Tuda అప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో Plots అమ్మకమునకు కలవు.స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9885188510, 9032875777. [T-2234]

■ తిరుపతి-శ్రీకాళహస్తి రోడ్డుకు శ్రీ ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర తుడా అప్రూవల్ ప్లాట్లు అం. రూ. 32,000/- వెంకటగిరి రోడ్డు వాంపల్లి-బీమవరం దగ్గరDTCPఅప్రూవల్ ప్లాట్లుఅం. రూ.12,000/- స్పాట్ రిజిస్ట్రేషన్,10%డిస్కౌంట్.9705484242. [T-2251]

■ తిరుపతి ఎయిర్‌పోర్టు కు సమీపంలో మొబైల్ అండ్ ఎలక్ట్రానిక్ హబ్‌కు చేరువలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో తుడా అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. 8790196650. [T-863268]

TOLET


■ At Bairagipatteda, Tirupati, 2 BHK @ 7,500/ Month, 1000 Sqft, Godown @ 12,000/ Month, Petty Shop @ 4,000/ Month, Landlord Mobile: 8801521525. [T-97]

■ తిరుపతిలో ఇండ్లు, ఆఫీసులు, గోడౌన్‌లు, షాపులు, గెస్ట్‌హౌస్‌లు బాడుగకు కావాల్సినవారు,ఇవ్వదలచినవారు సంప్ర: బ్రిడ్జి కన్సెల్టెన్సీ,తిరుపతి, 9949906584. [T-845982]

WANTED

■ భూమి కావలెను. చిత్తూరు కార్పొరేషన్ లో 2-3 కి.మీ దూరంలో 10 ఎ.ల భూమి అగ్రి/నాన్ అగ్రికల్చరల్ గానీ, ఇళ్ళకోసం కావలెను.7386870440, 7386999417. [T-845875]

HEALTH CARE



DIABETOLOGIST

■ డా॥నాగమ్మ హాస్పిటల్, మల్టీస్పెషాలిటీ సెంటర్, షుగర్, డయాబెటిస్ సంబంధిత సమస్యలు, డయాబెటిక్ ఫుట్‌కేర్, Diabetic Unhealed wounds, జ్వరం, బి.పి. సం:భవానీ నగర్,తిరుపతి ✆ 0877-2226533. [T-845972]

WEIGHT LOSS

■ 5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పు లు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14278]

TOURS & TRAVELS



యాత్రా స్పెషల్

■ తేది 2/9 గోవాటూర్ 3రో.4,500/-, 10/9, 14/9,18/9 కావేరి పుష్కరాలు 3రో. 3,500/- (తమిళనాడు), 18/9 కావేరిపుష్కరాలు5రో. 5,000/- (కర్ణాటక). InfiTurism, Tirupati, 7730810126. [T-845989]

Wanted

■ **Wanted** receptionist (Female) in Computer Institute on Urgent basis Qualification: Inter or Degree Contact: 9030352525 [T-823191]

■ **Wanted** M.Sc & B.Sc Nursing Faculty. Attractive Salary, Food & Accommodation Free. Tpt. Cell: 9701893939, 7207273333 [T-5249]

■ **Delivery Boys for Cordial Couriers** Take Home: Rs.12000/- - Rs.15000/- *T&C Including Allowances & Incentives, Requirment: Bike, Driving Licence, Smart Phone ✆ 8096977706 [T-2980]

■ చిత్తూరు జిల్లా మహల్ BSA హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సులు కావలెను. అనుభవము కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సెల్: 9440449625 [T-2981]

■ తిరుపతిలో పనిచేయడానికి సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ స్టాఫ్ మగవారు కావలెను. జీతం:6,000, 6,500, 7,000, Age: 18-45సం.లు.✆ 9032224442. [T-4090]

■ ప్లాస్టిక్ పరిశ్రమ. మీ ఇంటి వద్దనే. నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ ప్రై. - 97052 98333. [R-121]

■ శ్రీకాళహస్తి శ్రీరామ్ చిట్స్ ఆఫీస్ నందు పనిచేయుటకు ఏదైనా డిగ్రీ కల్గిన యువతీ/యువకులు కావలెను. వయోపరిమితి 27సం. ఆకర్షణీయమైన జీతంకలదు. 9000883235, 9032083923. [T-863016]

■ Computer Operator and Sales Men (or) Women Required Contact: Madhuri Silver Palace,Srikalahasti, ✆ 9951338666, 08578-221295. [T-863015]

■ MNC Company Jobs in Tirupati Retd & VRS from Central & State Govt. Employees any can apply. Contact Cell: 9642881535. [T-2246]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్స్ నందు పనిచేయుటకు Tallyలో అనుభవం కల్గిన అకౌంటెంట్ కావలెను. & మార్కెటింగ్ చేయుటకు Sr. మార్కెటింగ్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ కావలెను. ✆ 95810 24968. [T-2271]

■ మీ అర్హతకు తగిన ఉద్యోగం! Free Career Counciling తో Bangalore Company లలో BPO/Voice/Non-Voice/Banking/Web Design/ Software డిజిటల్ మార్కెటింగ్‌లో ఉద్యోగం జీ: 10K to 20K Q: SSC to PG 7329998930 [T-2669]

■ ప్రముఖ మెడికల్ డిస్ట్రిబ్యూటర్ నందు పనిచేయుటకు బాయ్స్ కావలెను.సంప్రదించండి: సాయి పవిత్ర మెడికల్స్, పెద్ద కాపువీధి, తిరుపతి,సెల్:93920 52555. [T-2275]

■ Men for Medical shop in tirumala Exepericenc 2 years.Salary: 7500 with food, Contact Cell: 9966751288 [C-860770]

■ తిరుపతి నవ్య డిజిటల్స్ నందు పనిచేయుటకు Photoshop, Premier, After Effects, Multimedia తెలిసిన లేడీస్ కావలెను. సంప్ర:9014488879, 9848088878. [T-863306]

■ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.Pay tm e Kyc అకౌంట్స్ Open చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ,యువకులు కావలెను. సంప్రదించండి: 9491478203. [T-845983]



■ విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు చిత్తూరుటౌన్, తిరుపతిలలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 80961 85999, 83675 56999 [B-588]

■ ఇండియన్ గ్రూప్ ఆఫీసులో ట్రైనీ మేనేజర్స్‌గా జాబ్ చేయుటకు 10th/Inter/Degree/ITI, డిప్లొమా P/F అభ్యర్థులు కావలెను. ట్రైనింగ్‌లో నెలకు రూ.7000 to రూ. 9000, ట్రైనింగ్ తర్వాత 18000 (నో ఫీజ్) + ఫ్రీ రూం సెల్: 9652965528 [T-2278]

■ తిరుపతి, బైరాగిపట్టెడ (ఆర్చ్ రోడ్డు) బ్యూటీపార్లల్ నందు పనిచేయుటకు బ్యూటీషియన్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర : 9553454335 [T-2277]

■ తిరుపతి నగరంలోని Fitness Institute లో పనిచేయుటకు Receptionist, Yoga Teacher మరియు Hostel లో పనిచేయుటకు కావలెను. స్త్రీలకు మాత్రమే. సంప్ర : 9515686264 [T-2277]

■ **A well reputed educational group** require exp.mktg executives for promotion of educational services in Rayalaseema Districts. Contact: 8008882480, 8008155508 (between 10am to 5pm). email: careershyd.edu@gmail.com [HA-19219]

■ Wanted Teachers: For science and Mathematics from (1-5), Salary: 15k _ 20k. Preference for hostlers. immediately contact: 9502485242 A well reputed residential school in Vempalli Kadapa. [C-860820]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నల్లబజారుకు చౌక బియ్యం

నిరుపేదల కడుపు నింపే సబ్సిడీ బియ్యం అక్రమార్కుల పాలవుతోంది. రేషన్ బియ్యాన్ని కొందరు వ్యాపారులు స్మగ్లింగ్ చేస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు. ఆంధ్రా రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి తమిళనాడులో విక్రయిస్తుండగా, తమిళనాడు రేషన్ బియ్యాన్ని ఆంధ్రాకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రధానంగా సరిహద్దు మండలాల్లో ఈ తతంగం ఏళ్ల తరబడి సాగుతున్నా అధికార యంత్రాంగం చూసీ చూడనట్లు వ్యవహరిస్తోంది.



- తమిళనాడు సరిహద్దు మండలాలే స్మగ్లింగ్ కేంద్రాలు
- కోట్లకు పడగలెత్తుతున్న స్మగ్లర్లు
- మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం

పుత్తూరు : రేషన్ బియ్యం ఎల్లలు దాటుతోంది. పేదల కడుపు నింపేందుకు సబ్సిడీపై ప్రభుత్వం అందించే బియ్యాన్ని కొందరు అక్రమార్కులు ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారు. రేషన్ బియ్యాన్ని కొందరు డీలర్లే స్మగ్లర్లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. వేలిముద్రలు సరిపోవడం లేదంటూ ప్రతి నెలా కొంత మంది లబ్ధిదారులకు బియ్యాన్ని ఇవ్వకుండా ఎగ్గొట్టేయడం, తూకాల్లో మోసం చేసి బియ్యాన్ని మిగలబెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే అంగన్‌వాడీలకు అందిస్తున్న బియ్యం సైతం పక్కదారి పడుతున్నట్లు సమాచారం. ఇటీవల గర్భిణులకు, బాలింతలకు అంగన్‌వాడీల్లోనే అన్నం వడ్డించాలంటూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఇందుకుగాను ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా బియ్యం సరఫరా చేస్తోంది. అయితే ఈ అన్నం తినేందుకు చాలా మంది ముందుకు రాకపోవడంతో బియ్యం అలాగే మిగిలిపోతోంది. దీంతో కొందరు కార్యకర్తలు 50కిలోల బస్తాను రూ. 450కే డీలర్లకు అమ్మేస్తున్నట్లు భోగట్టా. మధ్యాహ్న భోజన పథకానికి అందిస్తున్న బియ్యం సైతం పక్కదారి పడుతోంది. బయోమెట్రిక్ అటెండెన్స్ ఉన్నా, చాలామంది విద్యార్థులు భోజనానికి ఇళ్లకు వెళుతుండడం, మరికొందరు ఇంటి వద్ద నుంచి భోజనం తెచ్చుకుంటుండడంతో బియ్యం మిగిలిపోతోంది. ఈ బియ్యాన్ని నిర్వాహకులు డీలర్లకు అమ్ముకుంటున్నారు.



ఇటీవల పుత్తూరు ఆర్పీఎఫ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న తమిళనాడు రేషన్ బియ్యం, (ఇన్‌సెట్) జూలైలో విజిలెన్స్ అధికారులకు పుత్తూరులో పట్టుబడిన చౌకబియ్యం

కల్తీ చేసేస్తున్నారు..

డీలర్ల వద్ద నుంచి కిలో రూ. 10 చొప్పున కొనుగోలు చేస్తున్న స్మగ్లర్లు, సమీపంలోని రైస్‌మిల్లుల్లో పాలిష్ పట్టిస్తున్నారు. వీటిని బ్రాండెడ్ బియ్యంలో కలిపేసి విక్రయిస్తున్నారు. అలాగే తమిళనాడులో ఆంధ్రా బియ్యానికి ఉన్న డిమాండ్‌ను సొమ్ము చేసుకుంటున్నారు. ఉదయం వేళల్లో సరిహద్దులు దాటిస్తున్నారు. ఇందుకుగాను పుత్తూరు, నగరి, నారాయణవనం ప్రాంతాల్లో ఏకంగా గోడౌన్లను ఏర్పాటు చేసుకున్నారు. తమిళనాడులో ఉచితంగా ఇస్తున్న రేషన్ బియ్యం కూడా స్మగ్లర్ల పంటపడిస్తోంది. ప్రతి రోజు చెన్నై నుంచి వచ్చే రైళ్లలో తమిళనాడు రేషన్‌బియ్యాన్ని తరలిస్తూ పుత్తూరు, నగరి పట్టణాల్లోని స్మగ్లర్లకు విక్రయిస్తున్నారు. వీటిని సైతం పాలిష్ చేసి కిలో రూ. 30 లెక్కన విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

చూసీచూడనట్లు ఉంటున్న అధికారులు

బియ్యం అక్రమ వ్యాపారం బహిరంగంగా జరుగుతున్నా అధికార యంత్రాంగం చూసీ చూడనట్లు వ్యవహరిస్తోంది. జూలైలో తిరుపతికి చెందిన విజిలెన్స్ అధికారులు దాడిచేసి తమిళనాడుకు తరలిస్తున్న 5 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకునే వరకు స్థానిక అధికారులు పట్టించుకోలేదు. అలాగే నిత్యం పుత్తూరు, నగరి రైల్వేస్టేషన్లలో తమిళనాడు నుంచి రేషన్ బియ్యం సరఫరా అవుతున్నా, ఎట్టకేలకు ఆర్పీఎఫ్ పోలీసులు గత మంగళవారం ఒక్క కేసు నమోదు చేశారు. సుమారు రెండు టన్నుల తమిళనాడు రేషన్‌బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఇవి రెండు తప్ప గత ఏడాది కాలంలో రేషన్ బియ్యం స్మగ్లింగ్ అడ్డుకునేందుకు అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలు శూన్యం. ప్రతి శాఖకు నెలవారీగా మామూళ్లు ముట్టుతుండడంతో అధికారులు స్మగ్లర్ల వైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు పటిష్ట చర్యలు తీసుకుని బియ్యం స్మగ్లింగ్‌ను అరికట్టాల్సి ఉంది. ఈ విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా, ఆయన అందుబాటులోకి రాలేదు.

రోడ్డు ప్రమాదాలు తగ్గించండి



ఎస్పీ రాజశేఖర్‌బాబు

చిత్తూరు అర్బన్ : జిల్లాలో ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో మృతులు యువతే ఉండటం ఆందోళన కలిగిస్తోందని, ప్రమాదాలు జరగకుండా పోలీసులు అన్ని చర్యలు తీసుకోవాలని చిత్తూరు ఎస్పీ రాజశేఖర్‌బాబు ఆదేశించారు. ఆదివారం చిత్తూరు నుంచి ఆయన జిల్లాలోని సీఐలతో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలకు దూరంగా ఉండొచ్చనే విషయం ప్రజల్లోకి వెళ్లాలన్నారు. ఇప్పటికే పోలీసు విభాగం వాహనచోదకుల నుంచి ప్రమాణపత్రాలు తీసుకుంటోందన్నారు. ప్రమాణపత్రాలతో చేతులు దులుపుకోకుండా నిత్యం పోలీసులు రోడ్డుపై తిరుగుతూ ప్రమాదాల నివారణకు సైతం పూనుకోవాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో సూచిక, హెచ్చరిక బోర్డులు పెట్టడం చేయాలన్నారు. ఇక జిల్లాలో అదృశ్యం కేసులు మిస్టరీగా మారుతున్నాయన్నారు. వీటిని ఛేదించడానికి ప్రతి స్టేషన్ నుంచి ఓ ప్రత్యేక బృందం దృష్టి సారించాలని తెలిపారు.

రాష్ట్రపతి పర్యటనపై సమీక్ష

- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ప్రద్యుమ్న
- పనుల వేగవంతానికి అధికారులకు ఆదేశాలు

తిరుపతి మెడికల్ : భారత రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ మొట్ట మొదటిసారిగా సెప్టెంబర్ 1, 2 తేదీల్లో తిరుపతి, తిరుమలలో పర్యటించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ ప్రద్యుమ్న ఆదివారం వివిధ విభాగాధిపతులతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ స్విమ్స్‌లో విలేకరులతో మాట్లాడారు. సెప్టెంబర్ ఒకటో తేదీ శుక్రవారం సాయంత్రం రాష్ట్రపతి వస్తారని తెలిపారు. తిరుపతి విమానాశ్రయం నుంచి తిరుమలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళతారన్నారు. అదే రోజు తిరుమలలో బస చేస్తారని, 2వ తేదీ ఉదయం తిరుపతి పద్మావతి మహిళా వైద్యకళాశాల చేరుకుని భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. శ్రీపద్మావతి మహిళా వైద్యకళాశాల ఆస్పత్రి భవనాన్ని రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రపతి పర్యటించే ప్రాంతాలను తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మొహంతి, సబ్ కలెక్టర్ నిశాంత్‌కుమార్, స్విమ్స్ డైరెక్టర్ టీఎస్ రవికుమార్‌తో కలసి ఏర్పాట్లను పర్యవేక్షించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పద్మావతి మహిళా వైద్య కళాశాల, ఎస్వీ యూనివర్సిటీలోని శ్రీనివాస ఆడిటోరియం, తనపల్లి రోడ్డులోని రామానాయుడు కల్యాణమండపాన్ని ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పద్మావతి మహిళా వైద్యకళాశాల ఆస్పత్రి సుందరీకరణ పనులు పూర్తిచేయాలని తెలిపారు. శ్రీపద్మావతి మహిళా వైద్యకళాశాల భవనా న్ని రూ.139.42 కోట్లతో నిర్మించినట్టు తెలిపారు. ఈ భవనంలో 700 పడకలు, నాలుగు బ్లాక్‌లుగా విభజించి నిర్మించినట్లు చెప్పారు. ఈ భవనాన్ని రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.



స్విమ్స్‌లో పద్మావతి మహిళా వైద్య కళాశాల వద్ద ఏర్పాట్లను స్విమ్స్ డైరెక్టర్ రవికుమార్‌ను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రద్యుమ్న

నేడు ప్రజావాణి రద్దు

చిత్తూరు రూరల్ : జిల్లా ప్రజలు తమ సమస్యలను విన్నవించేందుకు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే మీ కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రద్యుమ్న ఒక ప్రకటనలో తెలిపారు. అధికార కార్యక్రమాలు అధికంగా ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి కలెక్టరేట్‌కు రావద్దని ఆయన సూచించారు.

రేపు తెలుగు భాషాదినోత్సవం

చిత్తూరు రూరల్ : తెలుగు భాషా దినోత్సవాన్ని స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రద్యుమ్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని, అధికారులు, తెలుగు భాష అభిమానులు, తదితరులు పాల్గొనాలని ఆయన కోరారు.

శ్రీకాళహస్తి బాలుడికి కళామణి అవార్డు



అవార్డు అందుకుంటున్న శ్రీకాళహస్తి బాల గాయకుడు పూల మునిదిలీప్ సాయికుమార్

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన బాల గాయకుడు (12) పూల మునిదిలీప్ సాయికుమార్‌ను ఆదివారం విజయవాడకు చెందిన శ్రీమువ్వ గోపాల కల్చ రల్ ఆర్ట్ అకాడమీవారు కళామణి అవార్డుతో సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికశాఖ సౌజన్యంతో అకాడమీవారు మూడు రోజుల పాటు విజయవాడలోని సిద్దార్థ ఆడిటోరియంలో నిర్వహించిన అన్నమయ్య పద్మనృత్య యజ్ఞం అనే కార్యక్రమంలో సాయికుమార్ పాల్గొన్నారు. విశేష ప్రతిభ కనబరచినవారికి అవార్డులు పంపిణీచేశారు. అన్నమయ్య సంకీర్తన పాడి ఆకట్టుకున్న సాయికుమార్ కళామణి అవార్డును అందుకున్నారు. అన్నమయ్య వంశంలో 12వ తరానికి చెందిన గురుశ్రీ డాక్టర్ తాళ్లపాక సందీప్‌కుమార్ దంపతులు, శ్రీమాన్ తాళ్లపాక శేషాధార రవికుమార్ దంపతులు ఈ అవార్డు అందజేశారు.

క్రీడాకారులకు గెలుపు, ఓటమి సహజం



ఫైనల్ మ్యాచ్ ప్రారంభిస్తున్న ప్రకాశం జెడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు

నాగులుప్పలపాడు : క్రీడాకారులకు గెలుపు, ఓటమి సహజమని, క్రీడల్లో పాల్గొనడం ద్వారా గొప్ప అనుభూతి పొందుతారని ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు అన్నారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలంలోని ఉప్పుగుండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం లీలావతి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ రాష్ట్ర స్థాయి చాంపియన్‌షిప్ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్రీడాకారులు శారీరక దారుఢ్యంగా ఉన్నప్పుడే క్రీడల్లో రాణించగలుగుతారన్నారు. తొలుత చిత్తూరు, పశ్చిమగోదావరి జట్ల జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో క్రీడాకారులను పరిచయం చేసుకున్న తరువాత బాల్ సర్వీస్‌తో పోటీలను ఆయన ప్రారంభించారు. అండర్–21 బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో చిత్తూరు, ద్వితీయ స్థానంలో పశ్చిమగోదావరి, తృతీయ స్థానంలో విజయనగరం, అండర్–21 బాలికల విభాగంలో పశ్చిమగోదావరి, చిత్తూరు, ప్రకాశం జిల్లాల క్రీడాకారులు వరుసగా మూడు స్థానాల్లో నిలిచారు. అండర్–14 బాలికల విభాగంలో చిత్తూరు, అనంతపురం, పశ్చిమ గోదావరి జట్లు వరుసగా మూడు స్థానాల్లో నిలిచాయి. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్‌పర్సన్ లీలావతి, ప్రతినిధి అత్తంటి ఏషయ్య కుమార్, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డేవిడ్, కార్యదర్శి సాంబశివరావు తదితరులు ఉన్నారు.

నేడు డీఎస్పీ రామ్‌కుమార్‌కు సన్మానం

చిత్తూరు అర్బన్: చిత్తూరు పోలీసు శాఖలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్.టివి.రామ్‌కుమార్‌ను జిల్లా అధికారుల ఆధ్వర్యంలో సోమవారం సన్మానించనున్నారు. నగరంలోని పుత్తూరు రోడ్డులో ఉన్న ఆర్.ఎల్.నాయుడు కల్యాణ మండపంలో సాయంత్రం 6 గంటలకు సన్మానం జరుగుతుందని పోలీసు శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

సం థిం గ్ స్పె ష ల్

బీట్ సౌండ్‌తో బెదరగొడుతున్నారు


బైకుకు అమర్చిన కూల్‌డ్రింక్ టిన్

గ్రామాల్లోని యువత బైకుకు బీట్‌ను పెంచుతూ ప్రజలను బెదరగొడుతున్నారు. బీట్ సౌండ్ కోసం వారి వాహనాలకు కొత్త కొత్త ప్రయోగాలు చేస్తున్నారు. ఇందుకు పనికిరాని కూల్‌డ్రింక్ టిన్(డబ్బా) వాడుతున్నారు. దీనిని సైలెన్సర్‌కు మూడు సెంటీమీటర్ల దూరంలో అమర్చుతున్నారు. దీంతో బైకు నుంచి వెరైటీ సౌండ్ వస్తోంది. ఈ ప్రయోగం వల్ల వాహనదారుల ఉత్సాహంగా ఉండవచ్చునేమో కానీ ప్రజలు మాత్రం బెంబేలెత్తుతున్నారు. – చిత్తూరు రూరల్

నేడు తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలోని రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వి. చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అర్జీలును స్వీకరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అధికారుల ఫోన్ నంబర్లు..

చిత్తూరు కలెక్టరేట్

క్యాడర్	పేరు	సెల్ నెంబర్
జిల్లా కలెక్టర్	ప్రద్యుమ్న	9491077001
జాయింట్ కలెక్టర్	గిరీషా	9491077002
జేసీ–2	చంద్రమౌళి	9948061155
డీఆర్వో	రజియాబేగం	9491077003
ఆర్డీఓ	కోదండరామిరెడ్డి	9491077005
సీపీఓ	భాస్కర్‌శర్మ	9849901496
డీఎస్‌వో	చాముండేశ్వరీ	8008301423
డీఆర్‌డీఏ పీడీ	రవిప్రకాష్‌రెడ్డి	7032522333
డ్వామా పీడీ	కూర్మనాథ్	9100966779
డీపీవో	ప్రభాకరరావు	9491071325
హౌసింగ్ పీడీ	ధనంజయుడ	7093930110
వ్యవసాయశాఖ జేడీ	విజయకుమార్	8886612501
హార్టికల్చర్ డీడీ	మైఖల్‌రాజు	7995086784
ఏపీఎంఐపీ పీడీ	ధర్మజ	7995087053
పశుసంవర్ధక శాఖ జేడీ	వెంకటరావు	9989932998
ఇరిగేషన్ ఎస్ఈ	శ్రీరామక్రిష్ణ	9440814821
సిరికల్చర్ జేడీ	దేవకుమార్	9849903449
మార్కెటింగ్ ఏడీ	గోపి	7331154893
ఏరువాక కోఆర్డినేటర్	రాజశేఖర్‌నాయుడు	9989623809

పోలీస్ శాఖ

క్యాడర్	పేరు	సెల్ నెంబర్
ఎస్పీ	రాజశేఖర్‌బాబు	9440796700
చిత్తూరు డీఎస్పీ	సుబ్బారావు	9440796704
క్రైమ్ డీఎస్పీ	రామకృష్ణ	9440796709
మహిళా స్టేషన్ డీఎస్పీ	గిరిధర్	9440900700
ట్రాఫిక్ డీఎస్పీ	కేశప్ప	9491074515
వన్‌టౌన్ సీఐ	విజయకుమార్	9440796707
టూటౌన్ సీఐ	వెంకటప్ప	9491074517
తూర్పు (తాలూక) సీఐ	చంద్రశేఖర్	9440796713
పశ్చిమ సీఐ	ఆదినారాయణ	9440796710
వన్‌టౌన్ ఎస్ఐ	సోమశేఖర్‌రెడ్డి	9959311757
వన్‌టౌన్ ఎస్ఐ	ఉమా మహేశ్వర్	9493342136
టూటౌన్ ఎస్ఐ	ఉమా మహేశ్వర్‌రెడ్డి	9666023394
డయల్ యువర్ ఎస్పీ	ప్రతిసోమవారం	8572–234000
ఎక్సైజ్ అర్బన్ సీఐ	గోపీకృష్ణ	9440902530

తేనెలొలుకు తెలుగు

- అమ్మ భాషను మరువొద్దు
- రేపు మాతృభాషాదినోత్సవం

చిత్తూరు ఎడ్యుకేషన్: తేనెకన్నా తీయనిది తెలుగు.. ఇటాలియన్ ఈస్ట్ ఆఫ్ ది తెలుగు .. దేశ భాషలందు లెస్స తెలుగు .. అజంతా భాష తెలుగు... అమ్మ పదం లోని కమ్మదనం తెలుగు.. నాన్న ప్రేమలోని తియ్యదనం తెలుగు.. ఇవి తెలుగు భాషపై పలువురు మహానుభావుల వ్యాఖ్యానాలు. వేల ఏళ్ల క్రితం ఉద్భవించిన తేనెలొలుకు తెలుగుకు నేడు అస్తిత్వం ప్రశ్నార్థకమవుతోంది. తెలుగులో బోధన, అధ్యయనం నేడు పాఠశాలలు, కళాశాలల్లో నామోషీగా మారిపోయింది. పాఠశాలల్లో తెలుగును టెలుగు పీరియడ్‌గా మార్చేశారు. ప్రపంచ భాషా సంఘం, యునెస్కోలు సాగించిన అధ్యయనంలో అంతరించిపోతున్న భాషలో తెలుగు ఉండడం విచారకరం. రేపు మాతృభాష దినోత్సవం సందర్భంగా నగవాసుల అభిప్రాయాలు..

పొంచివున్న ప్రమాదం ..



ప్రపంచం మొత్తంలో ఆరువేల భాషలు ఉండగా, వాటిలో సుమారు ఐదు వేల భాషలు అంతరించిపోయే ప్రమాదముందని యునెస్కో వెల్లడిస్తోంది. తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలు వారి మాతృభాషపై తీసుకుంటున్న చర్యలను ఆదర్శంగా తీసుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చట్టాలను కఠినంగా అమలు చేయాలి. తెలుగు భాష తీయనైనది. **- వాసు (తెలుగు అధ్యాపకులు, పీవీకేయన్ కళాశాల)**

నిర్బంధంగా అమలు చేయాలి



మాతృభాషలో మాట్లాడే వారిని తక్కువ స్థాయి వ్యక్తులుగా భావించే దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రాథమిక స్థాయి నుంచి డిగ్రీ, పీజీ వరకు తెలుగు భాషను నిర్బంధంగా అమలు చేయాలి. తెలుగు భాష, తెలుగు జాతి రెండూ విడదీయరానివి. తెలుగు వారందరూ తెలుగును నిలుపుకోకపోతే మన జాతి ఉనికి కోల్పోవాల్సి వస్తుంది.
- గోపీనాయక్ (తెలుగు అధ్యాపకులు, పలమనేరు)

గిడుగు రామ్మూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి



నేటి యువత గిడుగు రామ్మూర్తిని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. మన తెలుగు భాషకు చాలా ప్రాముఖ్యత ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. మన మాతృభాషను వదిలి పరాయి భాషను చేరదీస్తున్న సందర్భాలను చూస్తుంటే బాధ కలుగుతుంది. సందర్భాను సారం పొరుగు భాషలను వినియోగించాలే కానీ, ఆ భాషలనే నిత్యం వినియోగించడం సమంజసం కాదు.
- యువశ్రీ మురళి (తెలుగు ఉపాధ్యాయుడు)

సమష్టి కృషి చేయాలి..



చిత్తూరు రూరల్: భాషాభివృద్ధికి సమష్టి కృషి చేయాలి. అప్పుడే మంచి ఫలితం ఉంటుంది. భాషాభివృద్ధి జరగాలన్నా, పూర్వ వైభవం రావాలన్నా ప్రైవేటు సంస్థలు, విద్యాలయాలు, తల్లిదండ్రులు అంతా భాషపై అభిమానం పెంచుకోవాలి. ఒక వ్యవస్థ మాత్రమే భాషను కాపాడుకోలేదు. అన్ని శాఖలు, అన్ని వర్గాల వారు అభిమానం పెంచుకున్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతోంది.
- మర్రిపూడి దేవేంద్రరావు, రచయిత

పునాది మన తెలుగు భాషే



ఇతర భాషలకు తెలుగు పునాది వంటిది. మాతృ భాష బాగా వస్తేనే.. ఆంగ్లంలోనూ, ఇతర భాషల్లోనూ నైపుణ్యం పెంచుకునే వీలుంటుంది. అన్ని విద్యాసంస్థలల్లోనూ తెలుగును నిర్బందంగా అమలు చేయాలి. ప్రస్తుతం తెలుగు భాష వాడకం పూర్తిగా తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఎవరి పరిధిలో వారు కృషి చేస్తే అమ్మ భాషను కాపాడుకోవడం అసాధ్యం కాదు.
- రాజరత్నంరెడ్డి, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు

భాషను గౌరవించాలి




తల్లిని ఎలా గౌరవిస్తామో అలాగే మాతృభాషను కూడా గౌరవించినప్పుడే భాషకు గొప్పదనం వస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 18 కోట్ల మంది తెలుగుప్రజలు తెలుగు భాషకు పూర్వ వైభవాన్ని తెచ్చి విశ్వవ్యాప్తం చేయాలి. దేశభాషలందు తెలుగులెస్స అన్న గురజాడ మాటలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని తెలుగు వికసానికి కృషి చేయాలి.
- అర్జున్(తెలుగు అధ్యాపకులు)గుడిపాల

తెలుగుభాష అమృతతుల్యం



అన్నిభాషల్లో కన్నా తెలుగు భాష చాలా అమృతతుల్యమైనది. తెలుగుభాషకు గిడుగు రామ్మూర్తి చేసిన సేవలు ఎనలేనివి. తెలుగు మాధ్యమంలో చదువుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పించాలి. ప్రభుత్వం పొరుగు రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకోవాలి. దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాల పేర్లు తెలుగులోనే రాయాలి.
-ఏకాంబరం వుడయార్(ఉపాధ్యాయుడు)గుడిపాల.

తేనెకన్నా తీయనిది



తేనెకన్నా తీయనిది తెలుగు భాష. అంతటి మాధుర్యం ఉన్న అజంత భాషను మనం కాపాడుకోలేకపోతుండడం సిగ్గుచేటు. దేశ విదేశాల్లో మన తెలుగుభాషను, మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ.. వాటిని పాటిస్తుంటే తెలుగుగడ్డపై మాత్రం పాశ్చాత్య పోకడలకు పోతూ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం తగదు.
- లోకేష్ (సీఎస్ఆర్ కళాశాల కరస్పాండెంట్)గుడిపాల

నష్టాల ఊబిలో ఇటుకల పరిశ్రమ

- గణనీయంగా తగ్గిన అమ్మకాలు

గుడిపాల: ప్రభుత్వం సహకారం లేకపోయినా స్వశక్తితో ఎదగాలని భావించి మండలంలో ఎంతోమంది మట్టి ఇటుకల తయారీ పరిశ్రమలు ఏర్పాటు చేశారు. అయితే అప్పులు తెచ్చి తయారు చేసిన ఇటుకలకు గిరాకీ లేకపోవడంతో తయారీదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో చీలాపల్లె, 190 రామాపురం, 197 రామాపురం, 189 కొత్తపల్లె, గొల్లమడుగు, పానాటూరు తదితర గ్రామాల్లో భారీగా మట్టి ఇటుకల పరిశ్రమలు ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం పక్కా ఇళ్లు మంజూరు చేయకపోవడం వల్ల ఇటుకలకు డిమాండ్ గణనీయంగా తగ్గిపోయింది. దీనికితోడు సిమెంట్ ఇటుకల వినియోగం విరివిగా పెరగడం వీరికి శాపంగా మారింది. గతంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జోరుగా సాగడంతో అప్పట్లో మట్టి ఇటుకలకు గిరాకీ ఉండేదని ఆదాయం కూడా బాగా వచ్చేదని పరిశ్రమ నిర్వాహకులు చెబుతున్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తరువాత పక్కాఇళ్లు ఏమాత్రం మంజూరు కాకపోవడంతో పరోక్షంగా ఆ ప్రభావం తమ ఉపాధిపై పడిందని వాపోతున్నారు. ప్రస్తుతం మరుగుదొడ్లు, వర్మీకంపోస్టు యూనిట్‌లు నిర్మిస్తున్న వారు సిమెంట్ ఇటుకలు ఉపయోగిస్తున్నారని చెబుతున్నారు. ఇటుకలు అమ్ముడుపోకపోవడంతో బయట తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయని, వందలాది మంది ఉపాధికి దూరమవుతున్నారని ప్రభుత్వం ఆదుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.


డిమాండ్ లేకపోవడంతో కల్లాలకే పరిమితమైన మట్టి ఇటుకలు

రుణాలు మంజూరు చేయాలి

కేవలం ఇటుకల తయారీపైనే ఆధారపడి జీవిస్తున్న తమ లాంటి వారిని ప్రభుత్వం ఆదుకోవాలి. అన్ని రంగాలకు రుణ సదుపాయం కల్పిస్తున్న పాలకులు ఇటుకల పరిశ్రమలకు మాత్రం పూర్తిస్థాయిలో రుణాలు మంజూరు చేయడం లేదు.
– సాము(189కొత్తపల్లె)

నష్టాల్లో ఉన్నాం

గతంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఎక్కువగా ఉండేది. దీంతో డిమాండ్ పెరిగి ఇటుకల పరిశ్రమ లాభాల్లో నడిచేవి. ఇప్పుడు మార్కెట్‌లో సిమెంట్ ఇటుకలు విరివిగా లభించడంతో పాటు, తగినస్థాయిలో పక్కా ఇళ్లు మంజూరు కాకపోవడం వల్ల మట్టి ఇటుకలకు డిమాండ్ తగ్గి నష్టాల్లో ఉన్నాం.
– దొరై(గొల్లమడుగు)

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
   1) మన్నార్ సింధుశాఖ
   2) చిలకా సరస్సు
   3) గంగా-బ్రహ్మపుత్ర డెల్టా
   4) గోదావరి డెల్టా
2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) ఫిరం దీవులు - కథియవార్ తీరం
   2) నౌరా దీవులు - కచ్ తీరం
   3) ఆలియా బెట్ దీవులు - నర్మద, తపతి ముఖద్వారం
   4) ఎలిఫెంటా - కొచ్చిన్ తీరం
3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
   1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
   3) పులికాట్ సరస్సు
   4) మన్నార్ సింధుశాఖ
4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
   i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
   ii) సాగర్ b) కథియవార్ తీరం
   iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
   iv) బైసాలా d) గంగాడెల్టా
   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-c, ii-d, iii-a, iv-b
   3) i-b, ii-d, iii-a, iv-c
   4) i-c, ii-a, iii-d, iv-b
5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) కేరళ
   3) గుజరాత్ 4) ఒడిశా
6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) మహారాష్ట్ర 4) కర్ణాటక
7. కింది వాటిలో సరికానిది ఏది?
   1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
   2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
   3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
   4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి
8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
   1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
   3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి
9. కింది వాటిలో సరికానిది ఏది?
   1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
   2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
   3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
   4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి
10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
    1) గంగా 2) కృష్ణా
    3) సింధూ 4) బ్రహ్మపుత్ర
11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
    1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
    2) తమిళనాడుకు తూర్పు వైపు
    3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
    4) ముంబైకి దక్షిణం వైపు
12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
    1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
    3) కోకస్ జలమార్గం
    4) సెయింట్ జార్జెస్ జలమార్గం
13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
    1) అండమాన్ 2) నికోబార్
    3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ
14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
    1) ఎలిఫెంటా 2) నికోబార్
    3) రామేశ్వరం 4) సాల్సెట్టి
15. కింది వాటిలో సరైంది ఏది?
    1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
    2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
    3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
    4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి - పిట్లీ
16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
    1) భారత్, పాకిస్తాన్
    2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, మయన్మార్
17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
    1) నర్మద 2) తపతి
    3) కృష్ణా 4) ఇంద్రావతి
18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
    1) పైకారా జలపాతం - కావేరి నది
    2) కుంతాల జలపాతం - కడెం నది
    3) డుడుమా జలపాతం - వంశధార నది
    4) చిత్రకూట్ జలపాతం - ఇంద్రావతి నది
19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
    1) మహానది 2) కావేరి
    3) కృష్ణా 4) నర్మద
20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
    జలపాతం నదులు
    i) జోగ్ a) సువర్ణరేఖ
    ii) యెన్నా b) కావేరి
    iii) శివసముద్రం c) కృష్ణా
    iv) హుంద్రు d) శరావతి
    1) i-d, ii-a, iii-b, iv-c
    2) i-d, ii-c, iii-b, iv-a
    3) i-d, ii-b, iii-a, iv-c
    4) i-b, ii-a, iii-d, iv-c
21. హుంద్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మధ్యప్రదేశ్ 2) బిహార్
    3) జార్ఖండ్ 4) కర్ణాటక
22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
    1) ధువన్‌ధార - మధ్యప్రదేశ్
    2) శివసముద్రం - పశ్చిమ బెంగాల్
    3) జొరసొప్పా - కర్ణాటక
    4) చిత్రకూట్ - ఛత్తీస్‌గఢ్
23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
    3) కర్ణాటక 4) మహారాష్ట్ర
24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్
    2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
    4) కర్ణాటక
25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) మహారాష్ట్ర 4) కేరళ
26. కింది వాటిలో సరికానిది ఏది?
    1) మెరీనా బీచ్ - తమిళనాడు
    2) మైపాడు బీచ్ - ఆంధ్రప్రదేశ్
    3) కోవలం బీచ్ - మహారాష్ట్ర
    4) గంగాసాగర్ బీచ్ - పశ్చిమ బెంగాల్
27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
    i) అర్జున a) కేరళ
    ii) చెరాయ్ b) గోవా
    iii) శంకరపూర్ c) గుజరాత్
    iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
    1) i-c, ii-d, iii-b, iv-a
    2) i-d, ii-a, iii-b, iv-c
    3) i-c, ii-a, iii-d, iv-b
    4) i-b, ii-a, iii-d, iv-c
28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తమిళనాడు 2) గోవా
    3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక
29. 'జహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
    1) మహారాష్ట్ర 2) గుజరాత్
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) అండమాన్ దీవులు
    2) నికోబార్ దీవులు
    3) లక్షదీవులు 4) మాల్దీవులు
31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
    1) గంగా డెల్టా 2) లక్షదీవులు
    3) అండమాన్ దీవులు
    4) ముంబైకి దక్షిణంగా
32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
    1) తమిళనాడు 2) కేరళ
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
    1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
    3) కమోటా దీవి 4) కచ్చల్ దీవులు
34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
    3) మలబార్ తీరం
    4) కోరమాండల్ తీరం
35. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కెనరాతీరం - కర్ణాటక
    2) మలబార్ తీరం - కేరళ
    3) ఉత్కల్‌తీరం - పశ్చిమ బెంగాల్
    4) సర్కార్‌తీరం - ఆంధ్రప్రదేశ్
36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) గోవా 4) తమిళనాడు
37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) తమిళనాడు 4) పుదుచ్చేరి
38. కింది వాటిలో సరైన జత ఏది?
    1) కళింగ తీరం - ఒడిశా
    2) కోరమాండల్ తీరం - తమిళనాడు
    3) రాణా ఆఫ్ కచ్ తీరం - గుజరాత్
    4) పైవన్నీ సరైనవే
39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు
40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
    1) 8 2) 9 3) 10 4) 11
41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
    3) మహారాష్ట్ర 4) గుజరాత్
42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) కర్ణాటక 2) కేరళ
    3) గోవా 4) పశ్చిమ బెంగాల్
43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ
44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) ఒడిశా 2) తమిళనాడు
    3) కేరళ 4) గోవా
45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
    3) జైపూర్ 4) అజ్మీర్
46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
    1) సాంబర్ 2) దాల్
    3) లూనార్ 4) ఊలార్
47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
    1) సాంబార్ 2) చిలకా
    3) పులికాట్ 4) పుష్కర్
48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
    1) రాస్ 2) సుహేళి
    3) పిట్లీ 4) మినికాయ్
49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
    1) భారత్, మయన్మార్
    2) భారత్, మాల్దీవులు
    3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, శ్రీలంక
50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
    1) 12 నాటికల్ మైళ్లు
    2) 120 నాటికల్ మైళ్లు
    3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.
51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
    1) ఉత్తర అండమాన్ దీవులు
    2) లిటిల్ అండమాన్ దీవులు
    3) గ్రేట్ నికోబార్ దీవులు
    4) లక్షదీవులు
52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
    1) ఉత్తర అండమాన్
    2) మధ్య అండమాన్
    3) దక్షిణ అండమాన్
    4) కార్ నికోబార్
53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
    1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
    3) దక్షిణ అండమాన్
    4) మధ్య అండమాన్
54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
    3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

IBPS RRB Special
Quantitative Aptitude

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+ female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.

a) If $x > y$ b) If $x \leq y$
c) If $x < y$ d) If $x \geq y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$


8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. 25897 − 2434 + 3246 − 2642 = 7456 + ?
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345 + ?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
= 63 + 98 = 161 ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
∴Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) − 290
= 738 − 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
∴50% ⟹ 141
∴100% ⟹141×2=282 ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) − (30% of 190 + 40% of 280) = (210 + 140) − (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x-1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
$\therefore x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \leq y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ —— (i)
II. $8x + 9y = 34$ ——— (ii)
Equation (i) × 4 − (ii) × 3 gives
$24x - 44y = 528$
$\underline{24x + 27y = 102}$
$-71y = 426$ $\therefore y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 = \text{Rs. } 820$
Ans: b

13. Required % =
$= \frac{(25 + 10) - (13 + 10)}{(25 + 10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. $\text{Req.}\% = \frac{30 - 25}{25} \times 100 = 20\%$ ***Ans: e***

16. 8.6 × 4.5 × 30.2 = 1168.74
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 − 2434 + 3246 − 2642 = 7456 + ? Or, ? = 24067 − 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7 + 8 + 2 + 4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్–కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్–రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్–రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్–రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్–రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి


మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot




e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి




రంగులు వేయండి





మయూరంపై వరసిద్ధి కటాక్షం





మయూర వాహనంపై స్వామివారి దివ్యతేజం



పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న స్థానిక ఎమ్మెల్యే సునీల్‌కుమార్



యాగమూర్తికి పూజలు చేస్తున్న ప్రధాన అర్చకుడు

స్వయంభు శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండోరోజైన ఆదివారం రాత్రి వరసిద్ధి వినాయక స్వామి నెమలి వాహనాన్ని అధిరోహించి మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

- వైభవంగా మయూర వాహన సేవ
- పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సునీల్‌కుమార్

కాణిపాకం: వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోరోజు ఆదివారం రాత్రి స్వామివారు సిద్ధి, బుద్ధి సమేతంగా మయూర వాహనాన్ని అధిరోహించి మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. స్వామి వారికి అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి పలువురు మొక్కులు తీర్చుకున్నారు. ఈ వాహన సేవకు కాణిపాకం, చిన్నకాంపల్లె, కొత్తపల్లె, చిగరపల్లె, అగరంపల్లె, వడ్రాంపల్లె, దామరగుంట, కురప్పల్లెకు చెందిన రెడ్డి కులస్తులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఉదయం స్వామి వారి మూలవిగ్రహానికి పంచామృతాభిషేకం, ధూపదీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతించారు. రాత్రి సర్వాలంకార శోభితులైన ఉత్సవర్లను ఆస్థాన మండపానికి వేంచేపు చేశారు. ప్రత్యేక పూజల అనంతరం నెమలి వాహనంపై కొలువుదీర్చారు. ఉభయదారులు, దేవస్థానం అధికారుల ఆధ్వర్యంలో మేళతాళాల నడుమ స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఆలయ ఈఓ పూర్ణచంద్రారావు, ఈఈ మురళిబాలకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశు, ఏఈఓలు రవీంద్రబాబు, కేశవరావు, సూపరింటెండెంట్ స్వాములు, అధికారులు రమేష్‌బాబు, మల్లికార్జున, కోదండపాణి పాల్గొన్నారు.

పట్టువస్త్రాల సమర్పణ

స్వామివారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో స్వామివారికి పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్ ఉభయదారులతో కలిసి పట్టువస్త్రాలు సమర్పించారు. దేవస్థానం అధికారులు ఆయనకు ప్రత్యేక దర్శనం కల్పించి, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ ట్రస్ట్‌బోర్డు ఏర్పాటు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు, మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు మూషిక వాహనం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారు మూషిక వాహనంపై విహరిస్తూ భక్తలను అనుగ్రహించనున్నారు. వాహన సేవ రాత్రి పది గంటలకు ప్రారంభం కానుంది.

నిత్యపూజలతో యాగమూర్తి పర్యవేక్షణ

శ్రీవరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలను నిత్యపూజలతో యాగమూర్తి(క్రతువు) పర్యవేక్షించడం ఇక్కడ ఆనవాయితీ. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేకంగా యాగశాలను ఏర్పాటు చేసి పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన యాగమూర్తికి రోజూ ఉదయం, సాయంత్రం ఆలయ ప్రధాన అర్చకులు, ఈఓ పి.పూర్ణచంద్రరావు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

శ్రీవారికి రూ.21.59 లక్షల విరాళం

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారికి ఆదివారం రూ.21.59 లక్షల విరాళం అందింది. ఇందులో అన్నప్రసాదం ట్రస్టుకోసం రూ.18.28 లక్షలు, బర్డ్‌కు రూ.2లక్షలు, ప్రాణదానానికి రూ.1.31లక్షలు అందాయి. భక్తులు దాతల విభాగంలో డీడీలు అందజేశారు.

నేడు తిరుమలలో నంబి అవతార మహోత్సవం

సాక్షి, తిరుమల: వైష్ణవ భక్తుడు తిరుమల నంబి 1044వ అవతార మహోత్సవాన్ని సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తాతాచార్య వంశీకుల నేతృత్వంలో వాల్మీకి రామాయణ పారాయణం, వేద పారాయణం చేయనున్నారు. ఈ సందర్భంగా తిరుమల నంబి వంశీకులకు సన్మానం నిర్వహించనున్నారు.

శ్రీవారి దర్శనానికి 8 గంటలు



సాక్షి, తిరుమల: తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6 గంటల వరకు 58,860 మంది భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. 27 కంపార్ట్‌మెంట్లలోని సర్వదర్శనం భక్తులకు 8 గంటలు, టైం స్లాట్‌లోని కాలిబాట భక్తులు, రూ.300 టికెట్ల భక్తులకు 2 గంటల్లోనే శ్రీవారి దర్శనం లభిస్తోంది. గదులు ఖాళీగా ఉన్నాయి. హుండీ కానుకలు రూ.2.55 కోట్లు లభించాయి.

29న జిల్లా హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక

తిరుపతి స్పోర్ట్స్: హ్యాండ్‌బాల్ జిల్లా జట్టును ఈ నెల 29న ఎంపిక చేయనున్నట్లు జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.శివప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. తిరుపతి రూరల్ చింతకాల్వలోని పోగల కుప్పయ్య హ్యాండ్‌బాల్ క్రీడామైదానంలో మంగళవారం పోటీలు నిర్వహిస్తామని, ఇక్కడ ప్రతిభకనబరిచిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ పోటీలకు 1 జనవరి 2002 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. ఎంపిక చేసిన జట్టు సెప్టెంబర్ 2, 3 తేదీలలో కృష్ణా జిల్లా కొండపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందన్నారు. వివరాలకు 94917 90380, 90000 08017 సెల్ నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

శివక్షేత్రం..భక్తజన సంద్రం



శ్రీకృష్ణదేవరాయల మండపం వద్ద రాహుకేతు పూజల కోసం క్యూకట్టిన భక్తులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున క్యూకట్టారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఆలయంలోకి దళారీలు రాకుండా అడ్డుకట్ట వేశారు. దీంతో క్యూ సాఫీగా సాగింది. భక్తులు సైతం ప్రశాంతంగా స్వామి,అమ్మవార్లను దర్శించుకున్నారు. రాహు–కేతు పూజలు చేయించుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. పాతాళ వినాయకుని దర్శనానికి గంటలకొద్దీ నిరీక్షించాల్సి వచ్చింది.

ఎయిర్ రైఫిల్ పిస్టల్ పోటీల్లో ప్రతిభ



ఎయిర్‌రైఫిల్ పోటీల్లో ప్రతిభ చాటిన వెంకట అమరేష్‌కు రజిత పతకాన్ని అందిస్తున్న నిర్వాహకులు

తిరుపతి స్పోర్ట్స్: తమిళనాడులో నిర్వహించిన ఎయిర్ రైఫిల్ పిస్టల్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభకనబరిచినట్లు రైఫిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎన్.దేవరాజ్, ఎన్.సిద్ధయ్య తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ తమిళనాడు షూటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెన్నై, వీరాపురంలోని చెన్నై క్లబ్‌లో ఈనెల 21 నుంచి 26వ తేదీ వరకు 9వ సౌత్‌జోన్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్, పిస్టోల్ పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీలకు దక్షిణ భారతదేశంలోని ఏడు రాష్ట్రాల నుంచి 743 మంది క్రీడాకారులు హాజరయ్యారని తెలిపారు. ఇందులో చిత్తూరు జిల్లా రైఫిల్ అసోసియేషన్ నుంచి మొత్తం ముగ్గురు క్రీడాకారులు పాల్గొనగా వారిలో వెంకట అమరేష్ రెండు రజిత, ఒక కాంస్య పతకాలు సాధించారన్నారు. ఎన్.సుసిల్, ఎన్.ఎస్.చంద్రిక మహిళా విభాగంలో క్వాలిఫైయింగ్ స్కోర్‌ను సాధించినట్లు పేర్కొన్నారు. రైఫిల్ పిస్టోల్ పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను కార్యదర్శి కృపానందం, ఉప కార్యదర్శి జయరాజ్, సురేష్‌బాబు, దామోదర్ రెడ్డి, తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ పరిపాలనాధికారిణి వరలక్ష్మి తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

T I R U P A T I C I T Y
www.sakshi.com
సాక్షి సిటీ
తిరుపతి
సోమవారం 28-8-2017





కోలాహలం

మరిన్ని ఫొటోలు II&IIIలో

- ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం
- భారీగా తరలిన వినాయక ప్రతిమలు
- ఆకట్టుకున్న డప్పు, వాయిద్యాలు
- భక్తిశ్రద్ధలతో ఉట్లోత్సవం
- పోలీసుల పటిష్ట భద్రత

నిమజ్జనం సందర్భంగా వినాయక ప్రతిమలతో సందడిగా ఉన్న వినాయకసాగర్

అబ్బురం..కూచిపూడి నృత్యం

తిరుమల నాదనీరాజనం వేదికపై ఆదివారం కూచిపూడి నృత్యప్రదర్శన అబ్బురంగా సాగింది. రష్యాలో తపస్య స్కూల్స్ ఆఫ్ కూచిపూడి నాట్య సంస్థకు చెందిన ప్రవాస భారతీయులు పద్మరాగిణి కళాకారుల బృందం ఈ నాట్యప్రదర్శన నిర్వహించింది. పద్మరాగిణి తోపాటు రష్యాకు చెందిన మరో ఇద్దరు కళాకారులు కూడా చూడచక్కని నాట్యాభినయంతో భక్తులను మైమరపించారు. కళాకారులకు నాదనీరాజనం సిబ్బంది లడ్డూ ప్రసాదాలు అందజేశారు.

-సాక్షి, తిరుమల



అవస్థల జర్నీ

తిరుపతి–షిరిడీ మధ్య నడుస్తున్న వీక్లీ రైలులో రెండేళ్లుగా సమస్యలు రాజ్యమేలుతున్నాయి. జోనల్ స్థాయి రైల్వే అధికారులతో పాటు రైల్వేశాఖ నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికులు నరకయాతన పడాల్సి వస్తోంది. సుమారు 30 గంటలపాటు ప్రయాణం చేయలేక విసిగి వేసారాల్సి వస్తోంది. ప్రయాణ సమయాన్ని తగ్గించి, రైలులో సౌకర్యాలు పెంచాలనే ప్రతిపాదన ఉన్నా దానివైపు ఏ ఒక్కరూ కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. దసరాలోపు అయినా వీటిని పరిష్కరిస్తారోలేదోనని ప్రయాణికులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు.

- దసరా సెలవుల్లో పెరగనున్న షిర్డీ యాత్రికుల రద్దీ
- 29 గంటల ప్రయాణ సమయంతో సమస్యలెన్నో!
- స్తంభిస్తున్న బయో టాయ్‌లెట్లు
- బోగీ కొళాయిల్లో అందని నీరు



తిరుపతి అర్బన్: జిల్లా వాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న షిరిడీ డైరెక్ట్ రైలు రెండేళ్ల క్రితం తిరుపతి ఎంపీ వెలగపల్లి వరప్రసాద్ చొరవతో ప్రారంభమైంది. ఆ రైలు ఏర్పాటైందన్న సంతోషమే తప్ప ప్రయాణంలో ఏ ఒక్కరూ ప్రశాంతంగా వెళ్లివచ్చిన దాఖలాలు లేవు. ఈ రైలును 17417 నెంబరుతో వారాంతపు రైలుగా ప్రతి మంగళవారం ఉదయం 7 గంటలకు తిరుపతిలో బయల్దేరేలా రైల్వేశాఖ టైంటేబుల్ నిర్ణయించింది. 29 గంటలు జర్నీ. కానీ రైలులో కనీస వసతులు లేక ప్రయాణికులు నరకయాతన అనుభవించాల్సి వస్తోంది. అవస్థలపై ఆయా స్టేషన్ల రైల్వే అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

టాయ్‌లెట్లు బంద్

బోగీలలోని కొన్ని బయో టాయ్‌లెట్లు సక్రమంగా పనిచేయవు. పేరుకు మాత్రమే వీటిని

మిగతా IV లో

29 గంటల ప్రయాణం

ఈ రైలు ప్రతి మంగళవారం ఉదయం 7గంటలకు తిరుపతిలో బయలుదేరి బుధవారం మధ్యాహ్నం 12.15 నిమిషాలకు షిరిడీకి చేరేలా అధికారులు టైమ్ టేబుల్ నిర్ధేశించారు. తిరుగు ప్రయాణంలో బుధవారం సాయంత్రం 7గంటలకు షిరిడీలో బయలుదేరి గురువారం అర్ధరాత్రి 12:30 గంటలకు తిరుపతికి వచ్చేలా చర్యలు చేపట్టారు. అధికారిక టైమ్ టేబుల్ ప్రకారమే తీసుకుంటే ఈ రైలులో షిరిడీకి వెళ్లాలంటే 29 గంటల సమయం పడుతోంది. రైలుకు క్రాసింగ్‌లు, ఇతరత్రా ఇబ్బందుల వల్ల ఆ ప్రయాణ సమయం 32 గంటలు దాటుతోంది. అదేవిధంగా షిరిడీ నుంచి వచ్చేటప్పుడు కూడా 30 గంటలకు పైగా ప్రయాణం చేయాల్సి వస్తోంది. రైలు ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర మార్గాల్లో వెళ్తుతుండడం కూడా ప్రధాన కారణంగా రైల్వే అధికారులు సూచిస్తున్నారు.



యన్‌జీఓస్ కాలనీలో త్రిలోక్ సంస్థ అధినేత కె. రవిచంద్ర, తదితరులు



కొర్లగుంటలోని కోల్హాపూరులో వేలంపాటలో దక్కించుకున్న లడ్డూను తీసుకెళ్తున్న పుల్లూరు అమరనాథరెడ్డి





ఉండ్రాళ్లయ్యా.. వెళ్లిరావయ్యా



బైబై గణేశా..!

వెళ్లిరా న





దామినేడు చెరువులో వినాయక విగ్రహాల నిమజ్జనం



యన్‌జీవో కాలనీలో భక్తులకు అన్నదానం





నిమజ్జనం.. జనసంబరం



వినాయకసాగర్ వద్ద భక్తులకు ప్రసాదాల పంపిణీ



అన్నదానం చేస్తున్న యంగ్ ఎలైట్ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు



నృత్యాల సందడి



నిమ్మకాయల వీధిలో అన్నదానం చేస్తున్న కో-ఆపరేటివ్ టౌన్‌బ్యాంక్ డైరెక్టర్ భువన్‌కుమార్‌రెడ్డి



అశోకనగర్‌లో ఉట్టికొడుతున్న యువతులు



పద్మావతి పురం, మంగళం



రాయలచెరువు రోడ్డులో అన్నదానం చేస్తున్న వ్యాపార వేత్త హనుమంతరెడ్డి







బృందావనం అపార్ట్‌మెంట్ వద్ద వినాయక విగ్రహం వద్ద భక్తుల సందడి

ాయకా!









దామినేడు చెరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న భక్తులు



గణేష్ మహరాజ్‌కీ జై.. గణపతిబప్పా మోరియా.. జైజై గణేశా.. జై కొడుతా గణేశా.. నినాదాలతో తిరుపతి నగరం మార్మోగింది. చవితి సంబరాల్లో భాగంగా ఆదివారం జరిగిన నిమజ్జనోత్సవం కోలాహలంగా సాగింది. డప్పువాయిద్యాలు, బాణసంచా పేలుళ్లు, వాయిద్య కచేరీలు, జానపద నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పలు ప్రాంతాల్లో ఉట్లోత్సవం పోటాపోటీగా సాగింది. తిరుపతి-కరకంబాడి మార్గంలోని వినాయకసాగర్ వద్ద రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా యువకులు చిందులు వేశారు. టీటీడీ, తుడా, కార్పొరేషన్, పోలీస్, రెవెన్యూ, ఫైర్, ఎస్‌పీడీసీఎల్, ఇరిగేషన్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్, మాంగాటి గోపాల్‌రెడ్డి, పి.నవీన్‌కుమార్‌రెడ్డి, వూకా విజయ్‌కుమార్, గుండాల గోపీనాథ్, వరప్రసాద్, మాజీ సర్పంచ్ ఆదం సుధాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రామచంద్రారెడ్డి పర్యవేక్షించారు. దాదాపు 600 విగ్రహాలు నిమజ్జనం చేసినట్లు సమాచారం.

- తిరుపతి మంగళం



శివజ్యోతి నగర్‌లో ఉట్లోత్సవం



వినాయకసాగర్ వద్ద టీటీడీ ఏర్పాటు చేసిన అన్నమాచార్య సంకీర్తన కచేరి



ఊరేగింపు సందర్భంగా చిందులు వేస్తున్న యువకులు



లీలామహల్ వద్ద వినాయక విగ్రహాలకు హారతులు



వినాయక సాగర్ వద్ద నిమజ్జనాన్ని తిలకిస్తున్న ఎమ్మెల్యే సుగుణమ్మ



నిమజ్జనానికి బారులుతీరిన భక్తులు



చిందులు వేస్తున్న యువకులు

ఉరుస్తున్న రిజర్వేషన్ కార్యాలయం

తిరుపతి అర్బన్: నిత్యం వందలాది మంది ప్రయాణికులు వచ్చి వెళ్లే రైల్వే రిజర్వేషన్ కార్యాలయంలో చిన్నపాటి వర్షం కురిసినా ఉరుస్తోంది. ఇందులో భాగంగా బుధవారం రాత్రి నుంచి శుక్రవారం వరకు కురిసిన వర్షంతో కార్యాలయంలో చోట్ల ఉరుస్తుండడంతో అధికారులు, ఉద్యోగులతో పాటు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా టికెట్ బుకింగ్ కౌంటర్ల వద్ద, లోపల కమ్యూనికేషన్ విభాగం గదిలోను వర్షం కురిసిన ప్రతిసారి వర్షపు నీరు కారుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో బుకింగ్ కౌంటర్ల ఫర్నిచర్, ఇతర రికార్డులు తడిసిపోతున్నాయి. వర్షం కురుస్తుందంటే అక్కడ పనిచేసే శానిటేషన్ సిబ్బందికి తలప్రాణం తోకకు వచ్చినంత పనవుతోంది. నీటిని బక్కెట్లలో పట్టడం, కార్యాలయ గదుల్లోని ఫ్లోర్‌పై ప్రవహించే నీటిని తోడి బయట పోయడం వంటి పనులతో అవస్థలు పడుతున్నారు. టికెట్ బుకింగ్ కౌంటర్ల ప్రాంతంతో పాటు ప్రయాణికులు నిలబడి టికెట్లు కొనుక్కొనే ప్రాంతంలోను అక్కడక్కడా రూఫింగ్ ఉరుస్తుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపునీరే కాకుండా రిజర్వేషన్ కార్యాలయ భవనంలోని రెండు అంతస్తుల్లో ఏర్పాటై ఉన్న ఇతర రైల్వే విభాగాల కార్యాలయాల్లోని బాత్‌రూమ్‌ల నుంచి కూడా డ్రైనేజీ నీరు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కౌంటర్ల ప్రాంతంలో ఉరుస్తూ ఉద్యోగులకు నరకప్రాయంగా మారింది. మరోవైపు కార్యాలయంలోని చార్ట్ గదిలో థర్మాకోల్ రూఫింగ్ పూర్తిగా ధ్వంసం కావడంతో కూడా ఉద్యోగులకు అవస్థలు ఎదురవుతున్నాయి. ఈ గదిలో సోమవారం మిద్దెపై నుంచి ఓ రాయి కూడా పడడంతో ఉద్యోగులు భయాందోళనకు గురయ్యారు. ఈ భవనం మరమ్మతుల గురించి రైల్వే ఇంజినీరింగ్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడం వల్లే ఈ దుర్భర పరిస్థితులు దాపురిస్తున్నాయన్న ఆరోపణలు వినబడుతున్నాయి.

పరిశీలించి మరమ్మతులు చేస్తాం

రిజర్వేషన్ కార్యాలయంలోని వివిధ ప్రాంతాల్లో రూఫింగ్ ఉరుస్తున్న విషయాన్ని పరిశీలించి మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. అందుకోసం గుంతకల్ డివిజన్ అధికారులకు నివేదించి వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడుతాం.

- సాంబమూర్తి, సీనియర్ సెక్షన్ ఇంజినీర్ (ఐఓడబ్ల్యూ), తిరుపతి రైల్వేస్టేషన్



రిజర్వేషన్ కార్యాలయం లోపల ఉరుస్తున్న ప్రాంతంలో ఉంచిన బకెట్

వినాయకునికి న్యాయమూర్తి పూజలు



అన్నప్రసాద వితరణ చేస్తున్న జస్టిస్ గోవిందరాజన్, మన్యం శ్రీనివాసులురెడ్డి తదితరులు

సాక్షి, తిరుమల: తిరుమలలోని నిత్యాన్నప్రసాద సముదాయం వద్ద కొలువైన వినాయక స్వామి ఆలయంలో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోవిందరాజన్ పూజలు చేశారు. వినాయక చవితి సందర్భంగా మన్యం శ్రీనివాసులురెడ్డి (ఎమ్మెస్సార్) నేతృత్వంలో ప్రతి ఏటా పూజలు నిర్వహించడం సంప్రదాయం. ఇందులో భాగంగా ఈసారి జస్టిస్ గోవిందరాజన్ దంపతులు, కుటుంబ సభ్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసి పూజలు చేశారు. తొమ్మిది రకాల అన్నప్రసాదాలతో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. చివరగా జస్టిస్ గోవిందరాజన్ దంపతులకు నిర్వాహకులు మన్యం శ్రీనివాసులురెడ్డి పట్టువస్త్రంతో సత్కరించారు.

గుండెపోటుతో కార్మికుడి మృతి

సాక్షి, తిరుమల: తిరుమలలో నాల్గో యాత్రిసదన్‌లో ఆదివారం కాంట్రాక్టు కార్మికుడు శ్రీనివాసులు (57) గుండెపోటుతో మృతిచెందాడు. మధ్యాహ్న షిఫ్ట్ విధి నిర్వహణలో ఉన్న ఆయన మరుగుదొడ్డి వద్ద గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. ఘటనా స్థలికి వైద్యులు చేరుకునేలోపే ప్రాణాలు విడిచారు. సమాచారాన్ని తిరుపతిలోని అతని బంధువులకు తెలిపారు. మృతదేహాన్ని అశ్విని ఆస్పత్రికి తరలించారు.

నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు



గొల్లపల్లి చెరువును పరిశీలిస్తున్న వెస్ట్ డీఎస్పీ కనకరాజు

తిరుపతి రూరల్(చంద్రగిరి): గణేష ఉత్సవాల్లో భాగంగా వినాయక విగ్రహాల నిమజ్జనంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు తగిన ఏర్పాట్లను నిర్వహించారు. ఆదివారం తిరుపతి రూరల్ మండలం గొల్లపల్లి పంచాయతీ సర్పంచ్ విడుదల ప్రభావతి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విడుదల మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఉట్లోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గణనాథుడుకి ప్రత్యేక పూజలను నిర్వహించి, నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు మంగమ్మ, యశోద, వాణి, గ్రామ పెద్దలు రాజారెడ్డి, మాదవయ్య తదితరులు పాల్గొన్నారు.

అవస్థల జర్నీ

► Iవ పేజీ తరువాయి

ఏర్పాటు చేసి గాలికొదిలేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాటి నిర్వహణను తిరుపతి, సికింద్రాబాద్, నాందేడ్, షిరిడీ స్టేషన్లలో అధికారులు పూర్తిగా విస్మరించారని ప్రయాణికులు ప్రతివారం మండిపడుతున్నారు. బయో టాయ్‌లెట్లకు అనుసంధానం చేసిన కొళాయిల పైపుల్లో కూడా నీరు రాదని, తిరుపతి నుంచి మంగళవారం వెళ్లేటప్పుడు, షిరిడీ నుంచి గురువారం వచ్చేటప్పుడు టాయిలెట్ల పనితీరు, శుభ్రత, నిర్వహణను ఎవరూ పట్టించుకోవడం లేదని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

నీటికొరత ఎందుకు..ఎలా?

సాధారణంగా తిరుపతి నుంచి నడిచే రైళ్లలో ఎక్కువగా రాత్రి వేళల్లో ప్రయాణించేవి ఉంటున్నాయి. షిరిడీ రైలు పగటిపూట బయల్దేరి ఎక్కువ సమయం పగలే ప్రయాణించే క్రమంలో నీటి వాడకం అధికంగా ఉంటోంది. ఒక్కో బోగీకి అమర్చిన నీటి ట్యాంకుల సామర్థ్యం 400 గ్యాలెన్లు. ఈ సామర్థ్యం ట్యాంకులైతే రాత్రి వేళ ప్రయాణించే రైళ్లకు సరిపోతుంది. దాంతో ఈ రైలులో తరచూ నీటి కొరత ఏర్పడుతున్నట్లు సమాచారం. అందుకు ప్రత్యామ్నాయంగా ట్యాంకుల సామర్థ్యం పెంచడమో, లేక ట్యాంకుల సంఖ్యను పెంచడమో చేయాల్సి ఉంది. ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టడం లేదు. ఈ ప్రభావంతో ఎక్కువగా టాయ్‌లెట్లపై, తరచూ బోగీల్లో చేతులు శుభ్రం చేసుకునే కొళాయిలపై పడుతోంది. పగటి పూటే ఎక్కువగా ప్రయాణం సాగించే రైళ్లకు ప్రతి 4 గంటలకు ఓసారి నీరు నింపితేగానీ సరిపోని పరిస్థితి. కానీ షిరిడీ రైలుకు తిరుపతిలో నీరు నింపితే సుమారు 13 గంటల ప్రయాణం తర్వాత సికింద్రాబాద్‌లో మాత్రమే నీరు నింపుతారు. ఇదిలా ఉండగా రానున్న దసరా సెలవులకు షిర్డీ వెళ్లే యాత్రికుల సంఖ్య బాగా పెరగనున్న దృష్ట్యా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



షిరిడీ రైలు నేమ్‌బోర్డు

దీనికి స్పందనేదీ?

ఈ రైలు ప్రయాణ మార్గాలను మార్పుచేయడం ద్వారా సమయాన్ని 22 గంటలకు తగ్గించుకోవచ్చని గతంలో జిల్లా రైల్వే అధికారులు రైల్వేబోర్డుకు నివేదించారు. టీటీడీ మాజీ చైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి కూడా రైల్వేమంత్రి సురేష్ ప్రభుకు వినతిపత్రం సమర్పించారు. షిరిడీ రైలుకు ప్రయాణ సమయం తగ్గించాలని విన్నవించారు. అయినప్పటికీ రెండేళ్లుగా అధికారుల్లో స్పందన లేదు. ప్రయాణ సమయం తగ్గింపుపై ముందుగా చర్యలు చేపట్టాల్సిన గుంతకల్ డివిజనల్, సికింద్రాబాద్ జోనల్ అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. నాలుగు రాష్ట్రాల షిరిడీ భక్తులకు ప్రయాణమే ఓ అవస్థగా తయారైంది.







కుటుంబ సభ్యులతో మంత్రి ఆదినారాయణరెడ్డి, డీజీ మురళీకుమార్ దంపతులు, ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై.దొర







కుటుంబ సభ్యులతో తమిళనాడు మంత్రి పాండ్యరాజన్, బి.సి.కమిటీ చైర్మన్ తిప్పేస్వామి, టీటీడీ మాజీ ఈవో ఎమ్‌జీ.గోపాల్

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల శ్రీవారిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం నైవేద్య విరామ సమయంలో రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి, శాసన మండలి బీసీ కమిటీ చైర్మన్ తిప్పేస్వామి, ఇన్‌కమ్ ట్యాక్స్ డీజీ మురళీకుమార్, తమిళనాడు మంత్రి పాండ్యరాజన్, ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ హెచ్‌వై.దొర, టీటీడీ మాజీ ఈవో ఎమ్‌జీ.గోపాల్ ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూప్రసాదాలు అందజేశారు. -సాక్షి, తిరుమల



34 పి.రాధ, మదనపల్లె
35 చరణ్‌సాయి, పూతలపట్టు
36 ముని, వీరభద్రకాలనీ, చిత్తూరు
37 భార్గవాచారి, మదనపల్లె
38 కె.లహరి, పుంగనూరు



39 జి.కృష్ణమూర్తి, మదనపల్లె
40 నదియా, చెన్నారెడ్డి కాలనీ, తిరుపతి
41 ఎం.స్వాతి, కుప్పం
42 ఎం.వినాయకం, బైరెడ్డిపల్లె
43 కె.రాజ్యలక్ష్మీ, తిరుపతి
44 మట్టి గణేషుడితో సతీష్, ప్రకాశం రోడ్, తిరుపతి

మట్టి గణపతికి జేజేలు

జిల్లాలోని భక్తులు మట్టి గణపతికి జేజేలు కొట్టారు. వినాయక చవితి సందర్భంగా 'సాక్షి' పిలుపుమేరకు పెద్ద మనసుతో పర్యావరణానికి పెద్ద పీట వేశారు. మునుపెన్నడూ లేని విధంగా ఈ సారి రసాయన రంగులతోపాటు ప్లాస్టర్ ఆఫ్ పారీస్ వంటి వాటికి స్వస్తి పలికారు. మట్టిగణపతిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సెల్ఫీలు దిగి 'సాక్షి'కి పంపారు. వీటిని 'సాక్షి' ప్రచురిస్తుంది. ఉత్సవాల అనంతరం యాజమాన్యం వీరిలో లక్కీడిప్ ద్వారా ముగ్గురిని ఎంపిక చేస్తుంది. అనంతరం నగదు బహుమతి అందించనుంది.

– సాక్షి నెట్‌వర్క్



57 మట్టి గణేశుడితో ఫొటో దిగిన తిరుపతిలోని తారకరామానగర్‌కు చెందిన గ్రీష్మ



58 మోహన్, వీరభద్రకాలనీ, చిత్తూరు



45 జి.పద్మజ, కొర్లగుంట, తిరుపతి
46 చాడెపల్లె జెడ్పీటీసీలో మట్టి వినాయకుడి విగ్రహంతో సెల్ఫీ దిగిన రుక్మిణమ్మ
47 రేణిగుంటలో మట్టి వినాయకునికి పూజలు చేస్తున్న చాముండేశ్వరమ్మ



48 రంగస్వామి, తిరుపతి
49 స్వాతి, బాలాజీ కాలనీ, తిరుపతి
50 ప్రశాంతి, తిరుపతి
51 కె.సి. ప్రతిమ, నగరి
52 సరస్వతి, మదనపల్లె
53 భాగ్యలక్ష్మీ, రేణిగుంట
54 భవ్య, భారతంమిట్ట, పాకాల
55 హిమజ, భారతంమిట్ట, పాకాల
56 గీత, కొర్లగుంట, తిరుపతి
59 కె.శిల్పారెడ్డి, బండ్ల వీధి, తిరుపతి



60 డాక్టర్ రజినీ రాజశేఖర్, పలమనేరు
61 కె.చాణక్య, కరకంబాడీ, రేణిగుంట
62 ఎస్.తేజసాయి, శ్రీకాళహస్తి
63 పార్వతమ్మ, న్యూ ఇండియా నగర్, తిరుపతి
64 వాసు, కొర్లగుంట, తిరుపతి
65 కె.చరిత్, పుత్తూరు
66 నరసింహులు, కొర్లగుంట, తిరుపతి
67 మట్టి గణేశుడి విగ్రహంతో ఫొటో సెల్ఫీ దిగిన పీటీఎంకు చెందిన ఏ. మీనా
68 ప్రసాద్‌రెడ్డి, చిన్నగొట్టిగల్లు



69 ఉదయ్‌కుమార్, గుడిపాలమండలం
70 బి.కె. రెడ్డెప్పరెడ్డి, పలమనేరు
71 రెడ్డి, పలమనేరు
72 శ్వేత, పుత్తూరు
73 అమల, తిరుపతి
74 శ్రీనివాసులురెడ్డి, తుమ్మలగుంట
75 టి. ప్రసాద్, చిత్తూరు
76 కె.సురేఖ, తిరుపతి
77 లలితమ్మ, మదనపల్లె
78 దామోదర్, కాణిపాకపట్నం
79 నాగభూషణమ్మ, చంద్రగిరి



మీ వీధిలో లేదా ఇంటిలో మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి 9705347806 నెంబరుకు వాట్సప్ ద్వారా పంపండి.
సాక్షి.. కేఆర్ ఆస్పత్రి అందించే బహుమతిని గెలుచుకోండి ..ఎంపిక చేసిన చిత్రాన్ని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా..మొబైల్ నెంబరు తప్పని సరిగా తెలియజేయండి. గణపతి ఉత్సవాల నంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం..ముగ్గురు విజేతలకు ఈ నగదును అందిస్తాం..

మన మతం.. పర్యావరణ హితం



యన్‌జీఓస్ కాలనీలో త్రిలోక్ సంస్థ అధినేత కె. రవిచంద్ర, తదితరులు




కొర్లగుంటలోని కోల్హాపూరులో వేలంపాటలో దక్కించుకున్న లడ్డూను తీసుకెళ్తున్న పుల్లూరు అమరనాథరెడ్డి





ఉండ్రాళ్లయ్యా.. వెళ్లావయ్యా





బైబై గణేశా..!



బృందావనం అపార్ట్‌మెంట్ వద్ద వినాయక విగ్రహం వద్ద భక్తుల సందడి

వెళ్లిరా నాయకా!



గణేష్ మహరాజ్‌కీ జై.. గణపతిబప్పా మోరియా.. జైజై గణేశా.. జై కొడుతా గణేశా.. నినాదాలతో తిరుపతి నగరం మార్మోగింది. చవితి సంబరాల్లో భాగంగా ఆదివారం జరిగిన నిమజ్జనోత్సవం కోలాహలంగా సాగింది. డప్పువాయిద్యాలు, బాణసంచా పేలుళ్లు, వాయిద్య కచేరీలు, జానపద నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పలు ప్రాంతాల్లో ఉట్లోత్సవం పోటాపోటీగా సాగింది. తిరుపతి-కరకంబాడి మార్గంలోని వినాయకసాగర్ వద్ద రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా యువకులు చిందులు వేశారు. టీటీడీ, తుడా, కార్పొరేషన్, పోలీస్, రెవెన్యూ, ఫైర్, ఎస్పీడీసీఎల్, ఇరిగేషన్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్, మాంగాటి గోపాల్‌రెడ్డి, పి.నవీన్‌కుమార్‌రెడ్డి, వూకా విజయ్‌కుమార్, గుండాల గోపీనాథ్, వరప్రసాద్, మాజీ సర్పంచ్ ఆదం సుధాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రామచంద్రారెడ్డి పర్యవేక్షించారు. దాదాపు 600 విగ్రహాలు నిమజ్జనం చేసినట్లు సమాచారం.

- తిరుపతి మంగళం



దామినేడు చెరువులో వినాయక విగ్రహాల నిమజ్జనం



యన్‌జీవో కాలనీలో భక్తులకు అన్నదానం





నిమజ్జనం.. జనసంబరం



వినాయకసాగర్ వద్ద భక్తులకు ప్రసాదాల పంపిణీ



అన్నదానం చేస్తున్న యంగ్ ఎలైట్ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు



అశోక్‌నగర్‌లో ఉట్టికొడుతున్న యువతులు



పద్మావతి పురం, మంగళం



నృత్యాల సందడి



నిమ్మకాయల వీధిలో అన్నదానం చేస్తున్న కో-ఆపరేటివ్ టౌన్‌బ్యాంక్ డైరెక్టర్ భువన్‌కుమార్‌రెడ్డి



రాయలచెరువు రోడ్డులో అన్నదానం చేస్తున్న వ్యాపార వేత్త హనుమంతరెడ్డి



వినాయక సాగర్ వద్ద నిమజ్జనాన్ని తిలకిస్తున్న ఎమ్మెల్యే సుగుణమ్మ









దామినేడు చెరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న భక్తులు



శివజ్యోతి నగర్‌లో ఉట్లోత్సవం



వినాయకసాగర్ వద్ద టీటీడీ ఏర్పాటు చేసిన అన్నమాచార్య సంకీర్తన కచేరి



ఊరేగింపు సందర్భంగా చిందులు వేస్తున్న యువకులు



లీలామహల్ వద్ద వినాయక విగ్రహాలకు హారతులు



నిమజ్జనానికి బారులుతీరిన భక్తులు



చిందులు వేస్తున్న యువకులు